నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
మంగళవారం 28-5-2024 పేజీలు 6
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం




# మరో అయిదు రోజులూ ఉక్కపోతే

**-ఆ తర్వాతే రుతు పవనాల రాక -ఈ ఏడాది సకాలంలోనే నైరుతి -ఈసారి సాధారణం కంటే అత్యధిక వర్షపాతం**

**విశాఖపట్నం, మే 27, మేజర్‌న్యూస్:** విశాఖ ప్రజలు ఉక్కపోతతో ఉడికిపోతున్నారు. ఉష్ణోగ్రతలు సాధారణంగానే ఉన్నా తీవ్ర ఉక్కపోత మాత్రం అందరినీ ఆందోళనకు గురి చేస్తోంది. తెల్లవారినప్పటి నుంచీ సూరీడు చుర్రుమంటూ చెమటలు పట్టించాడు. నగరంలోని ప్రధాన మార్గాలన్నీ జన సంచారం లేక వెలవెలబోయింది. ఉక్క పోతను తట్టుకోలేక సాయంత్రం నుంచీ బీచ్ వైపు వెళ్లే వారి సంఖ్య గత కొద్ది రోజులుగా పెరుగుతోంది. అయితే ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు సకాలంలోనే వస్తాయన్న అంచనాల నేపథ్యంలో సోమవారం విశాఖ వాతావరణ కేంద్రం, భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) ఆసక్తికర సమాచారం వెలువరించింది. కేరళలో రుతుపవనాల ప్రవేశానికి అనుకూల పరిస్థితులు ఉన్నాయని చల్లని కబురు చెప్పింది. మరో ఐదు రోజుల్లో కేరళలో రుతుపవనాలు ప్రవేశిస్తాయని ఐఎండీ వెల్లడించింది. అయితే అప్పటి వరకూ ఉక్కపోత తప్పేలా కనిపించడం లేదు. ఈ ఏడాది ఈశాన్య రాష్ట్రాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతుందని తెలిపింది. అదే సమయంలో వాయవ్య భారతదేశంలో సాధారణ వర్షపాతం నమోదవుతుందని...మధ్య దక్షిణ భారతదేశంలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ వివరించింది. తుఫాన్ బంగ్లాదేశ్ వైపు వెళ్లిపోవడంతో ఉత్తరాంధ్రలో ఎండలు దంచికొడుతున్నాయి. అలాగే రోహిణీ కార్తె కూడా ఈ నెల 25వ తేదీ నుంచీ




తోడవడంతో తీవ్ర ఉష్ణ తాపంతో విశాఖ వాసులు అల్లాడిపోతున్నారు.

# ఆ తాతకు 20 ఏళ్లు జైలు.. రూ.5 లక్షలు జరిమానా

**-మనవరాలిపై అత్యాచారం నేరం రుజువు -తీర్పు వెలువరించిన విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు**

**విశాఖపట్నం, మే 27, మేజర్‌న్యూస్:** ఓ బాలికపై పలు మార్లు అత్యాచారానికి పాల్పడిన నేరానికి విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు సోమవారం సంచలన తీర్పు వెలువరించింది. నిందితునికి 20 ఏళ్ల జైల్ శిక్ష, రూ. 5 లక్షల భారీ జరిమానా విధించింది. ఈకేసుకు సంబంధించి పోలీసులు అందించిన వివరాల మేరకు మల్కాపురం జాలరి వీదిలో నివాసం ఉంటున్న బాలిక తల్లి ఫిర్యాదు ప్రకారం ఆమె తన భర్త అత్తమామలు తో కలిసి రెండు అంతస్తుల భవనంలో ఉంటున్నారు. బాలిక తరచూ రెండవ అంతస్తులో ఉండే తన తాత గారి ఇంట్లో చదువుకుంటూ ఉంటుంది, అదేవిదంగా ఆ రోజు కూడా ఆమె చదువుకుంటున్న సమయంలో బాలిక తాత అయిన వి. శ్యామ్ సుందర్ ఆమె పైన పడి అత్యాచారం చేస్తుండగా బాలిక చెల్లి వచ్చి చూసి వెంటనే కిందకు వెళ్లి ఆమె తల్లికి చెప్పడంతో పైకి చూసి బాలిక ను ప్రశ్నించడంతో, ఆమెను అప్పటికే పలుమార్లు ఆమెపై అత్యాచారానికి పాల్పడినట్లు, ఆ విషయాన్ని ఎవరికైనా చెప్తే ఇంట్లో అందరినీ చంపేస్తా అని బెదిరించడంతో ఎవరికి చెప్పలేదని చెప్పగా, ఆమె తల్లి వెంటనే మల్కాపురం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేయడం జరిగినది, విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో కోర్టు వారు పై సంచలన తీర్పు చెప్పారు. ఈ కేసులో ముద్దాయికి శిక్ష పడేలా ప్రతిభ కనబరిచిన స్పెషల్ పోక్సో పీ.పీ కరణం కృష్ణని, కేసు ట్రయిల్ జరగడంలో పురోగతి చూపించిన కేసు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఏసిపి కె రంగరాజుని, సిబ్బందిని నగర పోలీసు కమిషనర్ డా.ఏ. రవి శంకర్ అభినందించారు. కోర్టు ట్రైల్స్ నందు విశేష సేవలు అందించడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ మేరకు సీపీ రవి శంకర్ మాట్లాడుతూ డి.జి.పి అదేశాల ను అనుసరించి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న ప్రయారిటీ కేసుల నందు కోర్టులో ట్రయిల్ కు వచ్చి కన్విక్షన్ పదేంత వరకూ ఉన్నతాధికారులు ప్రతీ కే సును శిక్ష పడే వరకూ పూర్తి మోనటరింగ్ చేయాలని, ప్రతీ ఉన్నతాధికారి 5 కేసు లు మోనటరింగ్ చేసే విధముగా అదేశాలు ఇచ్చామనీ ,కేసుల విషయం లో క్రమం తప్పకుండా స్టేషన్ ఇన్స్పెక్టర్ల తో మాట్లాడుతూ ఉండాలని, ఎక్కువ మిగతా 2లో



# పారిశ్రామిక అభివృద్ధికి రైల్వే ఊతం

**-వాల్తేరు రైల్వేలో జీఎం బెహరా తనిఖీలు**
**-పోర్టు, వ్యాగన్ వర్క్ షాప్‌లలో విస్తృత పర్యటన**



**విశాఖపట్నం, మే 27, మేజర్‌న్యూస్:** విశాఖపట్నంలో రైల్వే సౌకర్యాలు, అభివృద్ధి కార్యకలాపాల సమగ్ర తనిఖీని తూర్పు కోస్తా రైల్వే జనరల్ మేనేజర్ ఎంకె బెహెరా సోమవారం చేపట్టారు. రైల్వేలోని వివిధ విభాగాలకు చెందిన సీనియర్ జోనల్ అధికారులతో కలసి విశాఖ విచ్చేసిన ఆయన వాల్తేరు డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్...ఇతర



అధికారులతో కలసి పలు అంశాలపై తనిఖీ చేపట్టారు. విశాఖపట్నంలో రైల్వే అభివృద్ధి కార్యకలాపాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీ పురోగతిని అంచనా వేయడం, సవాళ్లను పరిష్కరించడం, మెరుగైన రైల్వే కార్యకలాపాలు, మౌలిక సదుపాయాల కోసం సహకార పరిష్కారాలను ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ అధికారుల బృందం పరిశీలించింది. తనిఖీ సందర్భంగా విశాఖపట్నం పోర్ట్ అథారిటీ, విశాఖ కంటైనర్ టెర్మినల్‌ను సందర్శించారు. అక్కడ వివిధ రైల్వే ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించారు. పోర్ట్‌లోని కీలకమైన స్థానాలతో పాటు సైడింగ్ మరియు లోడింగ్ పాయింట్‌లను బృందం క్షుణ్ణంగా పరిశీలిం చింది. విశాఖ పోర్టు అధారి టీ డిప్యూటీ చైర్‌పర్సన్ దుర్గేష్ కుమార్ దూబే, రైల్వే కార్యకలాపాలు మరియు మౌలిక సదుపాయాలపై ఇరు వర్గాలు సహాయ సహకారాలు అందించుకోవాలని నిర్ణయించారు. కార్గో వాల్యూమ్‌లను పెంచడానికి రేక్ ఆంక్షలను పెంచాలని, కొనసాగుతున్న రైల్వే విద్యుదీకరణ నవీకరణలను నొక్కి చెప్పారు. రైల్వే కార్యకలాపాలకు తిరుగులేని మద్దతును అందిస్తామని జీఎం బెహరా పోర్టు అధికారులకు హామీ ఇచ్చారు. విశాఖపట్నం మిగతా 2లో

వంబరిల్లి రోడ్డు

# లోయలో పడ్డ ఆటో

- ఏడుగురిని రిమ్స్‌కి తరలించిన వైద్యులు
- చికిత్స పొందుతూ ఏడేళ్ల బాలుడు మృతి
- క్షతగాత్రులను పరామర్శించిన జనసేన అభ్యర్థి జయకృష్ణ
- కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు



**సీతంపేట, మే 27, మేజర్‌న్యూస్:** మితిమీరిన వేగం, ఆటోకు ఇరువైపులా అదనంగా ప్రయాణీకులతో ఆటోలు నడపరాదనీ పోలీస్ లు ఎన్ని సార్లు ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన్నా ఆట్డోట్రవర్ల కు చెవికెక్కడం లేదు. పోలీస్ వారు చూసించుదనట్టు ఉండడంతో ఆటోడ్రైవర్ లు ఇష్టా రాజ్యం గా వెళ్నారన్నా ఆరోపణలు లేకపోలేదు. సీతంపేట లో ప్రతి సోమవారం వారపు సంత జరుగుతుంది. సీజనల్గా వారుపండించే పంటలు సంతకు తెచ్చి వరికి అవసరమైన ఇంటి సామాన్లు కొని తిరుగు ప్రయాణం అవుతారు. బస్సులు తిరగని గ్రామాలుకు ఆటోలు, వేన్లే దిక్కు.ప్రయానీకులు తెలిపిన వివరాలు ప్రకారం సోమవారం సీతంపేట వారపు సంతకు వచ్చిన పెదరామ పంచాయతీ వంబరిల్లి, వంబరిల్లి మిగతా 2లో

# స్క్రాప్ గోడౌన్లో అగ్నిప్రమాదం

**- దట్టమైన పొగతో ఉక్కిరి, బిక్కిరి అయిన పరిసర ప్రాంతప్రజలు -ప్రక్కనే గ్యాస్ గోడౌన్ భయకంపితులైన ప్రజలు -మంటలు ఆర్పేందుకు శ్రమించిన అగ్నిమాపక సిబ్బంది -గోడౌన్లో రక్షణ పరమైన చర్యలపై ఆందోళన -అనుకోని ప్రమాదాలు సంభవిస్తే అంతే సంగతులు**





**నరసన్నపేట, మే 27, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండల కేంద్రంలోని స్థానిక హెచ్పీ గ్యాస్ గోడౌన్ వద్ద స్క్రాప్ గోడౌన్ సోమవారం ఉదయం అగ్నికి ఆహుతి అయింది. గుర్తుతెలియని దుండగులు దీనిని తగలబెట్టి ఉండవచ్చునని స్క్రాప్ గోడౌన్ యజమాని కోరాడ వైకుంఠ రావు (బుజ్జి) అనుమానిస్తు న్నారు. సుమారు 60 లక్షల రూపాయల స్క్రాప్ అగ్నికి ఆహుతి అయినట్లు సమాచారం సమాచారం అందుకున్న నరసన్నపేట అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి వెళ్లి మంటలను అదుపు చేసేందుకు చర్య లు చేపట్టారు.రెండు ఫైర్ ఇంజనులతో సుమారు పది ట్యాంకుల నీటిని వెదజల్లి మంటలను అదు పులోకి తీసుకొచ్చారు. దట్ట మైన పొగ, మంటలతో ఆ ప్రాంతమంతా బీభత్సంగా మారింది. పక్కనే గ్యాస్ గోడౌన్ ఉండడం ఏమవు తుందో అని పట్టణవాసులు భయభ్రాంతులకు గుర య్యారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు లోకి తీసుకురావడంతో పట్టణ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదం మిగతా 2లో

కౌంటింగ్ రోజు 144 సెక్షన్

# 30 పోలీస్ యాక్ట్ అమలు

- రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సంయమనంతో వ్యవహరించాలి

-జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ




**అనకాపల్లి, మే 27, మేజర్‌న్యూస్:** ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న సందర్భంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సంయమనంతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ అన్నారు. అనకాపల్లి పట్టణంలోని పెంటకోట ఫంక్షన్ హాల్ లో సోమవారం నిర్వహించిన “శాంతి భద్రతల పరిరక్షణ అవగాహన సదస్సు” లో మిగతా 2లో

పొరపాట్లు లేకుండా

# పారదర్శకంగా ఓట్ల లెక్కింపు

- సందేహాలుంటే ఇప్పుడే అడగండి...ఇక్కడే పట్టు సాధించండి
- ప్రతీ అంశమూ వీడియో రికార్డింగ్
- శిక్షణ సదస్సులో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మల్లికార్జున



**విశాఖపట్నం, మే 27, మేజర్‌న్యూస్:** పొరపాట్లకు తావులేకుండా అత్యంత పారదర్శకంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిర్వహించాలని, అధికారులందరూ సమాయత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున పేర్కొన్నారు. లెక్కింపు ప్రక్రియలో పాల్గొనే అధికారులు, సిబ్బంది ప్రతి అంశంపైనా క్షుణ్ణమైన అవగాహన కలిగి ఉండాలని, సందేహాలుంటే శిక్షణ సమయంలోనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. జూన్ 04వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు ప్రక్రియపై స్థానిక చిల్డ్రన్ ఎరీనాలో సోమవారం ఉదయం నిర్వహించిన ఒక్క రోజు శిక్షణ సదస్సులో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పలు అంశాలపై సూచనలు చేశారు. ఓట్ల లెక్కింపు విధానంలో అనుసరించాల్సిన మిగతా 2లో

# కౌంటింగ్‌లో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం

**జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్**






**విజయనగరం బ్యూరో, మే 27, మేజర్‌న్యూస్:** ఓట్లను లెక్కించే ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ అన్నారు. కౌంటింగ్ లో పాల్గొనే మైక్రో అబ్జర్వర్లకు కలెక్టరేట్ ఆడిటోరి యంలో సోమవారం శిక్షణా కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయిం ట్ కలెక్టర్ మాట్లాడుతూ, మైక్రో అబ్జర్వర్ల విధులు, బాధ్యతలను వివరించారు. లెక్కింపు మిగతా 2లో

# వాళ్లను పంపిస్తే కౌంటింగ్ హాళ్లలో గందరగోళమే..

**-ఏపీలో జూన్ 4న ఓట్ల లెక్కింపు -ప్రధాన రాజకీయ పార్టీలపై ఆరోపణ -ఇండిపెండెంట్ల తరపున తమ వారిని ఏజెంట్లుగా పంపుతున్నారని ఆరోపణ**



**విశాఖపట్నం, మే 27, మేజర్‌న్యూస్:** కౌంటింగ్ హాల్స్ లోకి ఇండిపెండెంట్ అభ్యర్థుల తరపున ప్రధాన పార్టీల ముఖ్య అనుచరులను పంపించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని విశాఖ ఉత్తర నియోజక వర్గ అభ్యర్థి, సీబీఐ మాజీ జేడీ, జై భారత్ నేషనల్ పార్టీ అధినేత వీవీ లక్ష్మీనారాయణ ఆరోపించారు. ఈ మేరకు ఆయన సోమవారం ఈసీని ట్యాగ్ చేస్తూ ఆసక్తికర ట్వీట్ చేశారు. ఏపీలో మే 13న అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల పోలింగ్ జరిగింది. జూన్ 4న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఆ మేరకు ప్రభుత్వ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యంలో జై భారత్ నేషనల్ పార్టీ అధినేత వీవీ లక్ష్మీనారాయణ ఆసక్తికర ట్వీట్ ఇప్పుడు అన్ని వర్గాలను ఆలోచనలో పడేసింది. కౌంటింగ్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని ప్రధాన పార్టీల అభ్యర్థులు అధికారులను భయాందోళనకు గురి చేసేలా ఏర్పాట్లు జరుగుతున్నాయన్న అనుమానం వ్యక్తం చేశారు. అసలు ఇండిపెండెంట్ అభ్యర్థుల పేరుతో ప్రధాన పార్టీల నేతలను లోనికి అనుమతిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఏపీలో మిగతా 2లో

# లెక్కింపు కేంద్రాలకు సెల్ ఫోన్లు అనుమతి లేదు

**-లెక్కింపు ప్రక్రియ పూర్తి అయ్యే వరకు జాగ్రత్తలు పాటించాలి**
**-జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన్**



**శ్రీకాకుళం, మే 27, మేజర్ న్యూస్:** ఓట్ల లెక్కింపు కేంద్రాలకు సెల్ ఫోన్ లు అనుమతి లేదని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన్ ఆదేశించారు. శ్రీ శివానీ ఇంజనీరిం గ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో నియోజకవర్గాల వారీగా సోమవారం డ్రై రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు మిగతా 2లో

# పవన్ కళ్యాణ్ ఆశయం నెరవేరుతుంది

- ఉత్తరాంధ్రలో ప్రాజెక్టులు మూలనపడ్డాయి

-మాజీ మంత్రి, అనకాపల్లి కూటమి అభ్యర్థి కొణతాల



2 లో

## మానవత చాటిన పలాస పోలీసులు

**పలాస/మందస, మే 27, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజవర్గం పలాసలో భిక్షాటన చేస్తున్న సుమారు 15 మంది మహిళలు, పురుషులు, చిన్నారులను పలాస కాశీబుగ్గ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా.. మహారాష్ట్రకు చెందిన మాకు ఉపాధి కల్పిస్తామని ఓ ప్రబుద్ధుడు తీసుకొచ్చి ఇక్కడ నడి రోడ్డుపై వదిలి వెళ్లాడని వాపోయారు. తిరిగి స్వగ్రామం వెళ్లేందుకు చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో మహారాష్ట్ర వెళ్లేందుకు ఇలా భిక్షాటన చేస్తున్నామని చెప్పడంతో పోలీసులు చలించి బాధితుల రవాణా ఖర్చులు పోలీసులు సొంత నిధులు ఏర్పాటు చేశారు. వారికి భోజనం పెట్టి ట్రైన్ టికెట్ అనంతరం వారిని పలాస రైల్వే స్టేషన్ కు తరలించి, మహారాష్ట్ర పూణే వెళ్లే ట్రైన్ లో వారిని సాగనంపి మానవతను చాటుకున్న పలాస పోలీస్ శాఖ.

## నవధాన్యాలు సాగు నేలతల్లి బాగు



**గుర్ల, మే 27, మేజర్‌న్యూస్:** మండలంలోప్రకృతి వ్యవసాయ పద్ధతులు ఖరీఫ్ సీజన్లో తొలకరి వర్షాలు ముందుగా రైతులందరూ నవధాన్యాలు సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి తిరుపతిరావు సోమవారం అన్నారు. జమ్ము పేట గ్రామములో రైతులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అడిషనల్ డిపిఎం స్వామి నాయుడు రైతులకి జమ్మపేట గ్రామంలో సలహాలు సూచనలు ఉపయోగాలు వివరించారు. విత్తనాలు చల్లుకోవాలి తద్వారా నేల సారవంతంగా ఉంటుంది నేల ఎల్లపుడూ తేమగా ఉంటుంది వివరణ ఇచ్చారు నేలలో ఉండే సూక్ష్మజీవులు సమృద్ధిగా అభివృద్ధి చెంది మొక్కలకు అందిస్తాయి నేలకోతకి గురకాకుండా ఉంటుందిఅని చెప్పారు పశువుల మేతకు ఉపయోగపడుతుంది న్నారు. ఈ సంవత్సరం ప్రతి రైతు తనకున్న విస్తీర్ణంలో నవధాన్యాలు సాగు చేయించాలని కోరారు ఈ నవధాన్య కిట్లు రైతు భరోసా కేంద్ర పరిధిలో రైతులకు అందుబాటులో ఉంచుతామని వివరించారు ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సూర్య కుమారి సంతోషి దుర్గ లక్ష్మి రెడ్డి ఫౌండేషన్లు రవి రైతులు పాల్గొన్నారు.

## సీఆర్‌టీ, సవర విద్యా వాలంటీర్లను కొనసాగించాలి

### ఏపీటీఎఫ్ డిమాండ్



**పార్వతీపురం, మే 27, మేజర్‌న్యూస్:** గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో రానున్న విద్యా సంవత్సరానికి ఇప్పటికే ఉన్న సి ఆర్ టీలు, సవర విద్యా వలంటీర్లను విద్యాసంవత్సరం మొదటనుండే కొనసాగించే విధంగా గిరిజన సంక్షేమ శాఖ చర్యలు తీసుకోవాలని ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి మార్పు బాలకృష్ణ ఆధ్వర్యంలో జిల్లా శాఖ డీడీ ని కలిసి సోమవారం వినతిపత్రం సమర్పించారు. ముఖ్యంగా గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో డిప్యూటేషన్ పై ఉన్న ఉపాధ్యాయులు డిప్యూటీ వార్డులను మాతృ పాఠశాలలకు పంపించి డిప్యూటేషన్లను నిలువరించాలని కోరగా ఆమేరకు ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని డిడి వివరించారు. రాబో యే విద్యా సంవత్సరంలో ఖాళీలు పడ్డ డిప్యూటీ వార్డుల పోస్టుల్లో అదే ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బాధ్యతలు అప్పగించి డిప్యూటీ వార్డులు గా కొనసాగించాలని డిపిటేషన్లు పనికిరాదని శాఖ పరంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా శాఖ అధ్యక్షులు మహేష్ దుర్గారావు లో ఉన్నారు.

## విద్యాకానుక స్టాక్ పోయింట్ పరిశీలించిన డిఈఓ ప్రేమ్ కుమార్



**బాడంగి, మే 27, మేజర్‌న్యూస్:** బాడంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న విద్యాకానుక స్టాక్ పోయింట్ను మరియు మధ్యాహ్నం భోజనం కుక్ కమ్ హెల్పర్స్ శిక్షణను సోమవారం జిల్లా విద్యాశాఖధికారి ఎన్ ప్రేమ్ కుమార్ ఆకస్మిక పరిశీలన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాకానుకలు పాఠశాల తెరిచేనాటికి విద్యార్థులందరికీ అందించడం జరుగుతుందని ఈ లోగా కానుకలన్నీ స్టాక్ పాయింట్లో సక్రమంగా నిల్వచేసి భద్రపరచాలని ప్రతీ విద్యార్థికీ విద్యా కానుకలు అందేటట్లు చర్యలు తీసుకుంటున్నామని అలాగే కుక్ కమ్ హెల్పర్స్ కు ప్రత్యేక శిక్షణ అందించి విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం మెనూ ప్రకారం అందేటట్లు మధ్యాహ్న భోజన నిర్వాకులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డిఈఓ వెంట ఎంఈఓలు పి లక్ష్మణ దొర, ఎం.రాజేశ్వరిలు ఉన్నారు.

## గోవింద నాయుడు మాస్టారు గుండె పోటుతో ఆకస్మిక మృతి

### సంతాపం వ్యక్తం చేసిన పలువురు అభిమానులు, శిష్యులు



**బొబ్బిలి, మే 27, మేజర్‌న్యూస్:** బొబ్బిలి గాయత్రీ జూనియర్ కళాశాల మరియు గాయత్రి హై స్కూల్ కరస్పాండెంట్ పోల గోవింద నాయుడు సోమవారం ఉదయం (హార్ట్ ఎటాక్) గుండెపోటుతో తుది శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు.ఆయన పార్థవః దేహాన్ని,ఆయన స్వగ్రామమైన లిపిరిడిలి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.మధ్యాహ్నం 3 గంటల సమయంలో, అంతిమ సంస్కార కార్యక్రమాలు జరుగుతాయని తెలియజేశారు. అనేకమంది పిరిడి వెళ్లి ఆయన ఆయన మృతదేహానికి నివాళులర్పిస్తున్నారు. అలాగే ఆయన అభిమానులు, శిష్యులు పెద్ద ఎత్తున సంతాపం వ్యక్తం చేశారు.

## 'అమరుల సంస్మరణ సభ' కామ్రేడ్ పేరుపేరునా జోహార్లు

### బూటకపు ఎన్కౌంటర్లో

**పలాస/మందస, మే 27, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లాలో దేశానికి స్వాతంత్రం అనంతరం జరిగిన నక్సల్బరీ తిరుగుబాటు ఒక నూతన పార్టీ ఆవిర్భానికి దారితీసింది. అలాగే దేశంలో నెలకొన్న ఆర్థిక- రాజకీయ- సామాజిక విధానాలకు ప్రత్యామ్నాయ విధానాలను అతి ముందుకు తీసుకువచ్చింది. బాల్య దశలోనే పార్టీ ఎదుర్కొన్న క్రూరమైన నిర్బంధాన్ని, అణచివేతను ఎదుర్కొని, దాని నుండి కోలుకొని మరల పునర్నిర్మాణానికి పూనుకున్న క్రమంలో ఉద్యమము అనేక పాయలుగా చీలిపోయింది అయినా అది మరణించలేదు. ఈ మొత్తం క్రమంలో అమరులైన వారందరికీ పేరుపేరునా జోహార్లు అర్పిస్తున్నా :బొడ్డపాడు గ్రామ ప్రజలు జిల్లాలో మే 27 తొలి బూటకపు ఎన్కౌంటర్లో అమరులైన కామ్రేడ్ పంచాది కృష్ణమూర్తి తో పాటుగా ఏడుగురు కామ్రేడ్స్ అమరులైన రోజును "అమరుల సంస్మరణ సభ" గా జరుపుకుంటున్నారు. ఈ క్రమంలో అమరవీరుల త్యాగాల కో సం గ్రామంలో జరిగిన సభలో గ్రామ పెద్దలు వివరించారు స్ఫూర్తి అమర వీరులందరికీ లాల్ సలాం అంటూ బొడ్డుపాడు గ్రామంలో అమరువీరులైన జోహా



ర్లు జోహార్లు అంటూ కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంల లిబరేషన్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తామాడ సన్యాసిరావు. కామ్రేడ్ దుష్యంతు, కామ్రేడ్ కామేశ్వరరావు, కామ్రేడ్ రామారావు, కామ్రేడ్ అప్పారావు, కామ్రేడ్ కైలాష్, న్యూ డెమోక్రసీ నాయకులు కామ్రేడ్ బాలకృష్ణ, కామ్రేడ్ కుసుమ, కామ్రేడ్ రాపాక మాధవరావు, కామ్రేడ్ గోపి రామకృష్ణ, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

## అక్కడికి వెళ్తే రోగాలు ఖాయం



### - అపరిశుభ్రత నడుమ పిహెచ్సి
### - వైద్యుల మాట బే ఖాతరు దృష్టి సారించని ఉన్నతాధికారులు

**పార్వతీపురం రూరల్, మే 27, మేజర్‌న్యూస్:** మండలంలోని పెద్ద బండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైపు చూస్తేనే రోగాల బారిన పడతామని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆ పి హెచ్ సి కి వెళితే రోగం నయం అవడం పక్కన పెడితే ....లేనిపోని రోగాలు అంటుకుంటాయి అన్న ఆందోళనలో ప్రజలు ఉన్నారు. ఎక్కడ చూసినా అపరిశుభ్రత వాతావరణం దర్శనమిస్తుంది పీహెచ్ చుట్టుపక్కల విశాలమైన స్థలాలు ఉన్నప్పటికీ మురికి నీరు ఎక్కడికక్కడ నిలువ ఉండి దోమలు స్వైర విహారం చేస్తున్నాయి . పీహెచ్సీ చుట్టూ ఈ పరిస్థితి ఉంటే లోపల దానికి మూడు రెట్లు అధ్వానంగా అపరిశుభ్రతగా కనిపిస్తుంటుంది. వైద్యం కోసం ఉపయోగించిన చిరంజీవిలు దూది వ్యర్థాలు ఎక్కడికక్కడ కనిపిస్తాయి. రోగులకు ఉపయోగించిన సెలైన్ బాటిల్ తో పాటు రక్తపు దూదులు , ఇంజక్షన్లు నిల్వ ఉంచుతున్నారు. వీటి నుండి అనేక క్రిమి కీటకాలు ఏర్పడి అక్కడే తిరుగుతున్న వాటిని నియంత్రించే పరిస్థితి లేదు. మొక్కుబడిగా విధులకు వెళ్లి తూతూ మంత్రంగా ఫ్యాన్లు కింద కూర్చొని వైద్యులతో పాటు సిబ్బంది వెను తిరుగుతున్నారు తప్ప పి. హెచ్.సి స్థితి మార్చే ఆలోచన మాత్రం వారిలో కనిపించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం పీహెచ్సీ లోనే ప్రసవాలు జరిగేలా చర్యలు చేపడుతుంటే ఇక్కడ మాత్రం ప్రసవాలు కాదు కదా...? వచ్చిన రోగులకు పూర్తిస్థాయిలో వైద్యం కూడా అందడం లేదని అక్షర సత్యం. మండలంలోని సుమారు 15 పంచాయతీల ప్రజలు వైద్యం కోసం ఈ పీహెచ్సీ కు వస్తుంటారు. అలాగే అనేకమంది గర్భిణీలు మాసాంతపు పరీక్షల కోసం వచ్చినప్పటికీ వారి ఇబ్బందులు అన్ని ఎన్ని కాదు. కూర్చునేందుకు సరైన సౌకర్యం లేక గర్భిణీలు బాలింతలు చెట్ల కింద స్వేద తీరాల్సిన పరిస్థితి ఉంటుంది ఇంత దూరం నుంచి వైద్యం కోసం వచ్చిన వారికి ఆసుపత్రి సిబ్బంది దురుసుగా మాట్లాడటం కనీసం గౌరవం ఇవ్వకుండా వ్యవహరించడం అనేక సందర్భాల్లో బయటపడ్డాయి. ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు మాత్రం ఈ పీహెచ్ యొక్క స్థితిగతులను దృష్టి సారించేందుకు చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. వైద్య అధికారి మాటను పెడచెవిన పెట్టి సిబ్బంది, ఏఎన్ఎంలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్నది పలువురి ఆరోపణ. ఏది ఏమైనా ఈ విషయంపై ఉన్నతాధికారులు దృష్టి సారించి పరిస్థితులను చక్కదిద్దకపోతే రానున్న రోజుల్లో ప్రజలనుంచి తీవ్ర వ్యతిరేకత సరిచూడాల్సిన పరిస్థితి లేకపోలేదు .అంతేకాకుండా పెద్ద బండపల్లి పీహెచ్సీ కు ఉన్న కొద్ది పేరును కూడా పోగొట్టుకొని పరిస్థితి దగ్గర్లోనే ఉన్నదన్నది కొందరి సీనియర్ వైద్యశాఖ సిబ్బంది బాహాటంగా అంటున్నారు.

## ఎస్డిపి అందించిన పాత్రికేయ మిత్రుడు

### ప్రవీణ్ కుమార్ సింగూరుకు అభినందనల వెల్లువలు

**శ్రీకాకుళం, మే 27, మేజర్‌న్యూస్:** పత్రికా రంగంలో ఉంటూ ఈ రోజు అత్యవసర పరిస్థితులలో ఒక బాధ్యతగా ఆలోచించి తన ఎస్డిపిని (సింగిల్ డోనర్ ప్లేటిలెట్స్ ) అందించి ప్రాణాలు నిలపటంలో భాగామయ్యారు శ్రీకాకుళం సానా వీధికి చెందిన ప్రవీణ్ కుమార్ సింగూరు. ప్రవీణ్ జెసిఐ శ్రీకాకుళం సనైజర్స్ సెక్రెటరీగా, శ్రీకాకుళం చైల్డ్ రైట్స్ ఫోరం జాయింట్ సెక్రెటరీగా, టెలిఫోన్ అడ్వైజర్ కమిటీ మెంబర్ గా తన సేవలనందిస్తున్నారు. శ్రీకాకుళంకు చెందిన పి. కామేష్ ప్లేటిలెట్స్ కౌంట్ ఇరవై ఆరు వేలకు తగ్గిపోవటంతో స్థానిక పల్స్ వైద్యాశాలలో చికిత్స నిమిత్తం చేరగా, వైద్యులు అత్యవసరంగా ఓ పాజిటివ్ ఎస్డిపి అందించాలన్నారు. తోటి పత్రికా ప్రతినిధి, సామాజిక సేవకులు ఉర్లం. శివతేజ వాట్సాప్ స్టేటస్ ద్వారా విషయం తెలుసుకున్న ప్రవీణ్ సింగూరు శనివారం తన అమూల్యమైన ప్లేటిలెట్స్ ను న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంకు ద్వారా అందించి కామేష్ ప్రాణాలు కాపాడారు. అలాగే శ్రీ ధర్మ శాస్త్ర సన్నిధానం ట్రస్ట్ బరాటం సంతోష్, పాలకొండ ప్రశాంత్, పొట్నూరు గోవింద్ ల సహకారంతో సభ్యులు సాయి గణేష్ తన ఎస్డిపిని అందించారు. బరాటం సంతోష్, పాలకొండ ప్రశాంత్ లు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తమ తమ పనులలో, డ్యూటీలతో క్షణం తీరికలేకుండా ఉంటున్నారని, ఆపదలో ఉండేవారిని ఆదుకోవటానికి మనమంతా కొంత సమయాన్ని వెచ్చించాలన్నారు. దాతలు సాయి గణేష్, బ్లడ్మా బ్యాంకు యాజమాన్యం మాట్లాడుతూ పత్రికా రంగంలో ఉండేవారు కుటుంబానికి దూరంగా ఉంటూ, ఊరు, వాడా తిరుగుతూ సమాజానికి ఉపయోగపడే



సమాచారన్ని అందించాలనే బాధ్యతను నిర్వర్తిస్తూ సామాజిక సేవలో ఉండటం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా బ్లడ్ బ్యాంకు మేనేజర్ డా.టి.మణికంత రావు, జూనియర్ ఛాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్ శ్రీకాకుళం మెయిన్, గ్రీన్ సిటీ, సన్ రైజర్స్ సభ్యులతోపాటు పలువురు వక్తలు అభినంధించి ప్రవీణ్ ను, సాయి గణేష్ లను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రక్త దాతలు, శ్రీ ధర్మ శాస్త్ర సన్నిధానం ట్రస్టు సభ్యులు, మదర్స్ లవ్ ఫౌండేషన్ సుప్రజ రౌతు, సిక్కోలు స్వచ్ఛంద సేవా సమితి గిరిజాలా మహాలక్ష్మి, న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంకు టెక్నీషియన్ సతీష్ తోపాటు యాజమాన్యం పాల్గొన్నారు.

## పర్యాటక భవంతుల నిర్మాణాలతోనే సరి



**పూసపాటిరేగ, మే 27, మేజర్‌న్యూస్:** మండలంలోని చింతపల్లి పర్యాటక బలవంతుల పరిస్థితి దయనీయంగా మారింది. రాష్ట్ర విభజనకు ముందు పర్యాటక స్థలంగా తీర్చిదిద్దేందుకు చింతపల్లిలో రిసార్ట్స్ ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో అప్పట్లో లక్షలాది రూపాయలను విచ్చించి ప్రభుత్వం పర్యాటక బలవంతలను నిర్మించింది. వీరప్రేమత ప్రదేశమైన చింతపల్లి బీచ్ కు అత్యధిక మంది పర్యాటకులు తరలిరావడంతో పర్యాటకులకు కావలసిన ప్రత్యేక డార్మెంటరీలతో పాటు పర్యాటకులు ఉండేందుకు కాటేజీలు డ్రెస్ చేంజింగ్ రూమ్ లో వంటి భవంతులను నిర్మించారు. అప్పట్లో బీట్ భవంతుల నిర్మాణాలు చక చకా సాగిపోవడంతో పర్యాటకుల సంఖ్య పెరగడంతో పాటు పర్యాటకుల సౌకర్యార్థం పర్యాటక బలవంతులు ఉపయోగపడతాయన్న ఆశాభావాన్ని పలువురు వ్యక్తం చేశారు. అయితే భవంతలు పూర్తిస్థాయిలో నిర్మాణాలు సాగకపోవడంతో పర్యాటకులకు నిరుత్సాహపరి చినట్లే అయింది. ప్రతి యాట కార్తీక మాసంలో లక్షలాదిమంది పర్యాటకులు చింతపల్లి బీచ్ కు తరలి వస్తుంటారు. ఆ సమయంలో ఈ పర్యాటక భవంతులు అందుబాటులో ఉంటే వసతులకు ఇబ్బందులు ఉండేవి కావు. ఈ నిర్మాణాలు అర్ధాంతరంగా ఉండిపోవడంతో అవి కూడా పూర్తి శిథిలావస్థకు చేరాయి. పర్యాటక భవంతులు చుట్టూ వేసిన సుందరమైన రహదారులు దెబ్బ తినడంతో పాటు చెట్లు పేరుకుపోయి అటువైపు వెళ్ళలేని దయనీయ దుస్థితి ఏర్పడింది. ఫలితంగా ఈ భవంతల ప్రదేశాలు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. అధికారులు ఎప్పటికైనా స్పందించి అర్ధాంతరంగా నిలిచిపోయిన పర్యాటక భవంతులను పునర్ నిర్మించి పర్యాటకలకు ఉపయోగపడేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు పర్యాటకులు కోరుతున్నారు.

## పకడ్బందీగా కార్డోన్ సెర్చ్ పై వాహనాలు తనిఖీ

### - చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే కఠిన చర్యలు చేపడతాం
### - పట్టణ సిఐ నాగేశ్వరరావు

**బొబ్బిలి, మే 27, మేజర్‌న్యూస్:** పట్టణ లో ఎవరైనా చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ సిఐ ఎం. నాగేశ్వరరావు హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం ఉదయం ఇందిరమ్మ కాలనీ లో పలు వాహనాలు ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయనగరం జిల్లా ఎస్పీ శ్రీమతి దీపికా యం పాటిల్ ఆదేశాలతో, బొబ్బిలి డిఎస్పి పి శ్రీనివాసరావు పర్యవేక్షణలో, బొబ్బిలి ఇన్స్పెక్టర్ ఎం నాగేశ్వరరావు, ఇతర సిబ్బంది కలిసి బొబ్బిలి ఇందిరమ్మ కాలనీలో కార్డోన్, సెర్చ్ కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహించారు.చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించే వారి పైన,సరైన పత్రాలు లేని వాహనాలు వాడే వారి పైన, అక్రమంగా మద్యం అమ్మకాలు చేపట్టే వారి పైన, ఇతర అసాంఘిక కార్యక్రమా లు నిర్వహించే వారి పైన ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి,వారిని అదుపులోకి తీసుకొని, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సిఐ



నాగేశ్వరరావు తెలిపారు.

## పలాసలో వైసీపీ ప్రభావం కనిపిస్తుంది

**పలాస/మందస, మే 27, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజవర్గం లో 2024 ఫలితాలు పునరావృతం అవుతాయని వైసీపీ పలాస నియోజవర్గం అభ్యర్థి డాక్టర్ సిదిరి అప్పలరాజు స్పష్టం చేశారు. సోమవారం ప్రగతి భవనంలో మధ్యాహ్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీలు సర్పంచులు మూడు మండల కార్యకర్తలతో సమావేశంలో మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు పెద్ద ఎత్తున, స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. ప్రశాంతంగా ఎన్నికలు జరగడం సంతోషంగా ఉందన్నారు. అధికార యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసిందని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు పార్టీ కోసం తీవ్రంగా శ్రమించారని అన్నారు ప్రతిపక్ష పార్టీల బెదిరింపులు, కుట్రలను లెక్కచేయకుండా పనిచేసారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి చిత్తశుద్ధి వల్లే పార్టీకి మంచి పేరు వచ్చిందన్నారు. ప్రజలను ప్రతిపక్ష పార్టీలు ఎంతగానో మభ్యపెట్టినా, వాటిని ప్రజలు పట్టించుకోలేదన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టేందుకు రాష్ట్రంలో ప్రతిపక్షాలు కొన్ని హింసాత్మక ఘటనలకు పాల్పడ్డాయని తెలిపారు. జగన్ ముఖ్యమంత్రి అవ్వాలి అనే ఉద్దేశంతో ప్రజలు ఓటు వేశారని చెప్పారు. పలాసలో పెరిగిన పోలింగ్ శాతంతో వైసీపీకి కలిసి వచ్చే అవకాశం ఉందన్నారు. 2024 వైసీపీ ప్రభావం కనిపిస్తుందని స్పష్టం చేశారు.

## టీడీపీ సీనియర్ నేత రాఘవ రాజు ఇటీవల స్వర్గస్తులైనారు



**గుర్ల, మే 27, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం రాంబాబు రాజు కుటుంబ సభ్యులు తిరుమల రాజు కిరణ్ కుమార్ రాజు గారును విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జున సోమవారం గరివిడి వారి ఇంటి వద్ద పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గుర్ల మండల నాయకులు వెన్నె సన్యాసి నాయుడు, చనమల మహేశ్వర రావు, సంచాన సన్యాసి నాయుడు, నాగులపల్లి నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

## గతంలో ఏనుగులు దాడి ఇప్పుడు కుక్కల దాడి



**కురుపాం, మే 27, మేజర్‌న్యూస్:** కురుపాం నియోజకవర్గంలో ప్రాణాలకు విలువ లేకుండా పోయింది గతంలో ఏనుగులు దాడి ఇప్పుడు కుక్కల దాడి రక్షించేది ఎవరు కాపాడేదెవరు ప్రజల ప్రాణాలు కాపాడేవారు లేరా. నిద్ర వీడని జిల్లా పరిపాలనా యంత్రాంగం కుక్కలు దాడి లో వరుస మరణాలు సంభవిస్తున్నా నివారణ చర్యలు శూన్యం... ఇప్పుడు వరకు నలుగురు మృతి చెందగా పదిమందికి పైగా తీవ్రంగా గాయపడ్డారూ ఎంకెందరు చనిపోతే అధికారులు స్పందిస్తారని జియ్యమ్మవలస సీమ నాయుడు వలస ఉత్తర పాడు గ్రామానికి చెందిన నీరస శంకర్రావు, ప్రాణాల వదిలిగా ఇదే రోజున అదే సమయానికి గాయాలు పాలైన చీర శంకర్రావు పరిస్థితి విషమంగా ఉంది ఇప్పటికైనా అధికారులు మేల్కొ నీ మండలంలోని గ్రామాలు ప్రజలు ప్రాణాలు రక్షిస్తారని ప్రజలు కోరుతూ మండిపడుతున్నారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఖరీఫ్ సీజన్‌కు వరి విత్తనాలు సిద్ధం

### - రైతులు సద్వినియోగం చేసుకోవాలి
### - వ్యవసాయ శాఖ ఏడీ శ్యాం సుందర్



**బొబ్బిలి, మే 27, మేజర్‌న్యూస్:** ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ దృష్టిలో పెట్టుకొని వరి విత్తనాలు రైతుల కోసం సిద్ధం గా ఉంచామని వ్యవసాయ శాఖ ఏడీ మజ్జి శ్యాం సుందర్ తెలిపారు. ఇప్పటికే ఆయా రైతు భరోసా కేంద్రాల్లో వరి విత్తనాలు, జీలుగు, పిల్లి పెసర, సెనగ, తదితర విత్తనాలు రైతుల కోసం సిద్ధం గా ఉన్నాయని తెలిపారు. రైతులు అందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే వారి విత్తనాలు రైతుల కు సబ్సిడీ పై అందజేయడం జరుగుతుందని చెప్పారు.

**రైతుల కు సబ్సిడీ పై అందుబాటులో ఉన్న వారి విత్తనాలు:**

ఈ ఖరీఫ్ సీజన్లో ఆయా రైతు భరోసా కేంద్రాల్లో సబ్సిడీ పై వారి విత్తనాలు అందజేయడం జరుగుతుందని చెప్పారు. ముఖ్యంగా బిపిటి 5204 రకం 25 కేజీలు ధర 795 రూపాయలు, ఎంటియు 1224 రకం 25 కేజీలు 795 రూపాయలు, ఆర్ జిఎల్ 2537 రకం 30 కేజీలు 954 రూపాయలు, బిపిటి 3291 రకం 30 కేజీలు 834 రూపాయలు, ఎంటియు 1064 రకం 30 కేజీలు 894 రూపాయలు, ఎంటియు 7029 రకం 30 కేజీలు 894 రూపాయలు, ఎంటియు 1121 రకం 30 కేజీలు 894 రకం, ఎంటియు 1318 రకం 30 కేజీలు 894 రూపాయలు, ఆర్ఎన్ఆర్ 15048 రకం 25 కేజీలు 795 రూపాయలు ధర గా నిర్ణయించడం జరిగిందని ఏడీ తెలిపారు. రైతులు రైతు భరోసా కేంద్రాల్లో డబ్బులు చెల్లించి విత్తనాలు తీసుకుని వెళ్ళాలని కోరారు.

## ఎన్టీఆర్ జన్మదిన వేడుకలకు తరలిరండి



**శ్రీకాకుళం, మే 27, మేజర్‌న్యూస్:** తెలుగుజాతి గౌరవాన్ని దశదిశల చాటిచెప్పిన నాయకులు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ప్రజలే దేవుళ్లు, సమాజమే దేవాల యం అన్న నమ్మకంతో ముందుకెళ్లిన ఆంధ్రుల అందరి అన్న... కీ. శే. నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు (28.05.2024) ఉదయం 10గంటలకు 80 అడుగుల రోడ్డులోని జిల్లా టీడీపీ కార్యాలయంలో జరుగును. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పార్టీ అధ్యక్షులు కలమట వెంకటరమణ హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి టీడీపీ నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసిన గొండు శంకర్,కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి, శ్రీకాకుళం నియోజకవర్గం.

సూర్య

### నర్సీపట్నం శాఖ గ్రంథాలయంలో

# పెయింటింగ్‌లో శిక్షణ




**నర్సీపట్నం అర్బన్, మే 27, మేజర్‌న్యూస్:** గ్రంథాలయ శాఖ చేపడుతున్న వేసవి శిక్షణా తరగతులను నిర్వహణలో భాగంగా. శాఖా గ్రంథాలయం, నర్సీపట్నం నందు గ్రంథాలయధికారిణి పి. దమయంతి ఆధ్వర్యంలో గ్రంథాలయం చేపడుతున్న వేసవి శిక్షణా తరగతులు ప్రతిరోజు పలు అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. విద్యార్థిని విద్యార్థులకు పెయింటింగ్లో మెలుకువల నేర్పుతూ శిక్షణను ఇచ్చారు. పెయింటింగు ఆర్ట్స్ ఎలా వేయాలి అనే దానిపై విద్యార్థిని విద్యార్థులతో చేయించారు. శిక్షణ శిబిరంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# సెంచురీ క్లబ్ నూతన కార్యవర్గం

**విశాఖపట్నం, మే 27, మేజర్‌న్యూస్:** ఐబీపీ సెంచరీ క్లబ్, విశాఖపట్నం నిర్వహణ కోసం 2024- 2025 సంవత్సరము నకు ఎన్నికల కమిటీ వారిచే యాజమాన్య కార్యవర్గం ఎన్నికలు నిర్వహించచారు. యాజమాన్య కార్యవర్గం ఎన్నికలలో అధ్యక్షులు గా విష్ణుమూర్తి రాజు. ఎన్ ఉపాధ్యక్షులుగా ఎం.వి.శర్మ కార్యదర్శిగా వాసిరెడ్డి శ్రీమంత్ కోశాధికారిగా రమేష్ వై.బి కార్యవర్గ సభ్యులుగా విజయ కుమార్,అర్జునరావు, కృష్ణమూర్తి, మురళీకృష్ణ, శ్రీనివాస్. సిహెచ్. వి.వి.ఎస్., రవికాంత్, చిట్టిరాజు నియమితులైనారని టెన్నిస్ కార్యదర్శిగా పి.ఎస్.ఎన్.వర్మ నూతనంగా ఎన్నికైన కార్య వర్గం నకు సెంచురీ క్లబ్ సభ్యులు అందరు అభినందనలు తెలియచేసారు.

### భీమిలి ప్రీమియర్ లీగ్

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**తగరపువలస, మే 27, మేజర్‌న్యూస్:** సంగివలస మూడు అమ్మ వార్ల గుడి ఎదురుగా ఉన్న గ్రౌండ్ లో పోలమాంబ యూత్ సంగివలస ఆధ్వర్యం లో ఐ పి ఎల్ తరహాలో మొట్టమొదటి సారిగా మన ఏరియాలో నిర్వహిస్తున్నారు. భీమిలి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను సోమవారం ప్రారంభించిన అక్కరమాని వెంకటరావు,మణికంఠ స్వీట్ అధినేత ఆదిమూలం నాగరాజు, వెంపాడ వెల్ఫేర్ అధినేత వెంపాడ శ్రీనివాసరెడ్డి. ఐపీఎల్ తరహాలో ప్లేయర్స్ ని కొనుగోలు చేసి ఈ క్రికెట్ టోర్నమెంట్ సాగుతుంది. ఈ టోర్నమెంట్ లో 7 ఫ్రాంచైజ్ టీమ్ పాల్గొంటునాయి. పోలమాంబ ఫైటర్స్, టీమ్ అవెంజర్స్, బిఆర్ వారియర్స్, హిందిస్తాన్ ఎలెవన్స్, మార్నింగ్ స్టార్స్, కింగ్స్ ఎలెవన్స్,స్మాషర్స్ టీమ్ లు పాల్గొన్నాయి. ఈ టోర్నమెంటు 14 రోజులు జరుగుతుంది. మొదటి బహుమతి 40, 000 /- రూపాయలు, రెండవ బహుమతి 20,000/- రూపాయలు ఏర్పాటుచేసినట్టగా ఆర్గనైజర్స్ లోవరాజు, వెంకట్, రఘు తెలియజేశారు.

# ప్రమాదాలకు అడ్డ ఈ రోడ్డు



**ఆనందపురం, మే 27, మేజర్‌న్యూస్:** తరచూ వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలేదు ఆనందపురం మండలంలో బంటుపల్లి వారి గ్రామపంచాయతీ పరిధిలో శ్రీ శుభశ్రీ ఫంక్షన్ హాల్ జంక్షన్ వద్ద రోడ్డు పూర్తిగా శిథిలావస్థలో ఉంది వాహనదారులు రోడ్డు మలుపు వద్ద పెద్ద గుంత ఏర్పడి నిత్య ప్రమాదాలకు గురవుతున్నారుఈ మధ్యనే ఒక వ్యక్తి రెప్పపాటులో, ప్రమాదం నుండి ప్రాణాలను దక్కించుకున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ఆ గుంతకు మరమ్మత్తులు చేసి ప్రమాదాల నుండి వాహనదారులకు విముక్తి కల్పిస్తారని కోరుచున్నారు.

### పరీక్ష రాసేది 14 మంది

# పర్యవేక్షణకు 13 మంది సిబ్బంది



**రావికమతం, మే 27, మేజర్‌న్యూస్:** పదవ తరగతి పరీక్ష రాసే 14 మంది విద్యార్థులకు 13 మంది ప్రభుత్వం సిబ్బంది పర్యవేక్షించారు. పదవ తరగతి సప్లిమెంటరీ ఇంగ్లీష్ పరీక్ష సోమవారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించారు. ఈ పరీక్షకు 33 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 14 మంది మాత్రమే హాజరయ్యారు. వీరి పరిరక్షణకు ఇద్దరూ ఇన్విజిలేటర్లు, ఒక డిపార్ట్మెంట్ ఆఫీసర్, ఒక చీఫ్, ఏఎన్ఎం, ఆశ, హెల్పర్, ముగ్గురు పోలీసులు ఈ పరీక్షల పర్యవేక్షణకు నియమించబడ్డారు.

# అందరినీ ఆకర్షిస్తున్న మహనీయుల చిత్రాలు



**పద్మనాభం, మే 27, మేజర్‌న్యూస్:** మండలంలో రెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనంపై వేసిన మహనీయుల చిత్రాలు అందరినీ విశేషంగా ఆకర్షిస్తున్నాయి. అయితే ఇటీవల రెడ్డిపల్లి గ్రామానికి చెందిన పల్లంటి విశ్వేశ్వరకుమార్, భార్య శ్రావణి ఆర్థిక సాయంతో తరగతి గోడపై మహాత్మా గాంధీ, భారతమాత, రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్ ల చిత్రాలను ఆకర్షణీయంగా చిత్రకారుడు మజ్జి గౌరి వేసారు. ఈ చిత్రాలు రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. అయితే విశ్వేశ్వరకుమార్ తమ తల్లిదండ్రులు పల్లంటి అప్పలకొండబాబు, అమ్మాజీ జ్ఞాపకార్థం ఈ చిత్రాలను చేయించినట్లు పాఠశాల హెచ్.ఎం. సన్యాసిరావు తెలిపారు.

# జపాన్ గ్రాండ్ మాస్టర్ ఆధ్వర్యంలో కరాటే సెమినార్



**విశాఖపట్నం, మే 27, మేజర్‌న్యూస్:** జపాన్ గ్రాండ్ మాస్టర్ తకేషి మాసూయమా ఆధ్వర్యం లో కరాటే సెమినార్‌ను విశాఖపట్నం లో నిర్వహించామని మాస్టర్ సతీష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో సినీ హీరో సుమన్ తో పాటు ఎంతో మంది విశాఖ కరాటే క్రీడాకారులు మాస్టార్లు పాల్గొని జపాన్ గ్రాండ్ మాస్టర్ వద్ద ఎన్నో అడ్వాన్స్ టెక్నిక్స్ ను నేర్చుకున్నారన్నారు . ఈ యొక్క కార్యక్రమం లో రిటైర్డ్ ఎస్ పీ శశి భూషణ్ , జనసేన నాయకులూ బొడ్డేపల్లి రఘు , వై . నరసింహరాజు ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ యొక్క కరాటే సెమినార్ లో పాల్గొన్న క్రీడాకారులకు సర్టిఫికెట్స్ అందజేసారు. మాస్టర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ విశాఖ కరాటే క్రీడాకారుల భవిషత్ కోసం ఎన్నో అంతర్జాతీయ కరాటే పోటీలను విశాఖ లో నిర్వహించామని, భవిష్యత్‌లో మరెన్నో అంతర్జాతీయ కార్యక్రమాలను విశాఖ వేదిక గా నిర్వహిస్తామని తెలియజేసారు.

# విద్యార్థుల ప్రతిభకు వన్నెతెచ్చిన రెమో యాదవ్ సేవలు

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

**భీమునిపట్నం, మే 27, మేజర్‌న్యూస్:** విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారికి కావలసిన ప్రత్యేక శిక్షణను ఇప్పించడంలో రెమో లయన్స్ డ్రాగన్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ సేవలు అద్భుతమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. భీమిలిలో ఉన్న సిడార్ పాఠశాలలో ఏర్పాటు చేసిన మార్షల్ ఆర్ట్స్ లో సమ్మర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా గంటా నూకరాజు, సిడార్ పాఠశాల సి డి ఓ సునీల్, అసోసియేషన్ అధ్యక్షులు వరహాలు పాల్గొన్నారు. ముందుగా గంటా నూకరాజు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు క్రీడలుపట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ ఉండాలని అన్నారు. పిల్లల దృఢ సంకల్పానికి , మానసిక వ్యక్తి వికాసానికి ఇలాంటి శిక్షణలు చాలావరకు ఉపయోగ పడతాయని అన్నారు. ముఖ్యంగా గత రెండు దశబ్దాలుగా భీమిలి ప్రజలకు మార్షల్ ఆర్ట్స్ లో రెమో యాదవ్ అందిస్తున్న సేవలు మరువలేనివని అన్నారు. వందలాది మంది పిల్లలకు మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ ఇప్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు శ్రీకారం చుట్టడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. ఇంకా భవిష్యత్తులో రెమో యాదవ్ నిస్వార్థ సేవలు ఈ ప్రాంతానికి అవసరమని, ఆయన చేస్తున్న సేవలకు ఏ విధంగా అభినందనలు తెలియజేయాలో అర్థం కావడం లేదని గంటా నూకరాజు అన్నారు. అసోసియేషన్ అధ్యక్షులు వరహాలు మాట్లాడుతూ పేద పిల్లలకు కూడా అత్యున్నతమైన సేవలు అందించాలని, వారి తల్లిదండ్రుల్లో ఆనందం నింపాలనే ఉద్దేశ్యంతో మార్షల్ ఆర్ట్స్ లో ఉచిత వేసవి శిబిరాలు ఏర్పాటు చేసామని చెప్పారు.



సిడార్ పాఠశాల సిడిఓ సునీల్ మాట్లాడుతూ రెమో యాదవ్ అందిస్తున్న ఇలాంటి సేవలను ప్రతీ ఒక్కరూ అలవర్చుకొని ఉపయోగించుకోవాలని చెప్పారు. మాస్టర్, అసోసియేషన్ ఫౌండర్ రెమో యాదవ్ మాట్లాడుతూ ఈ అసోసియేషన్ కి భీమిలి పట్టణప్రజలు ఎంతో సహకరిస్తున్నారని అన్నారు. వారి సహకారం వలనే కొన్ని వందలమందిని నేటికి మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ ఇచ్చి ఆణిముత్యాలుగా తయారు చేస్తున్నామని చెప్పారు. అదేవిదంగా భీమిలి, తగరపువలస, పద్మనాభం, ఆనందపురం చుట్టుప్రక్కల ప్రాంత విద్యార్థులకు ఉచిత సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పీతల రమణ, డైరెక్టర్ రాంబాబు మరియు సభ్యులు పాల్గొన్నారు.

# హాస్టల్ రోడ్డు పనులు ప్రారంభించిన అధికారులు



**ఆనందపురం, మే 27, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం లోడగలవాని పాలెం పంచాయతీ శ్రమజీవుల కాలనీ, బాలికల వసతి గృహం రోడ్ గుంతలుగ ఏర్పడి,అద్వానంగా తయారయింది అధికారులు రోడ్డు నిర్మిస్తామని చెప్పి 8 నెలల క్రితం సుమారు 8 లక్షల రూపాయలు కేటాయించి గ్రావెల్ మట్టి పోసి పనులను గాలికి వదిలేసారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న కాలనీవాసులు మురుగు నీరు పోవడానికి కాలువ లేకపోవడంతో రోడ్డుపైనే మురుగు కూపంగా తయారయింది. దీనిపై ఇటీవల పలు వార్త పత్రికలో వెలువడిన కథనానికి స్పందించిన అధికారులు పైపులు వేసి రోడ్డు ఏర్పాటుకు సోమవారం పనులు ప్రారంభించారు అనంతరం సి సి రోడ్డు ఏర్పాటు చేయునున్నట్లు మండల ఇంజనీరింగ్ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. అద్వాన స్థితిలో ఉన్న రోడ్డు పనులు ప్రారంభించడంతో కాలనీవాసులు హాస్టల్ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### పోలింగ్ రోజున తమపై దాడిచేసిన జెడ్పీటీసీ గిరిబాబు, అనుచరులపై

# చర్యలు తీసుకోవాలని పోలీసు కమీషనర్‌కి ఫిర్యాదు

**పద్మనాభం, మే 27, మేజర్‌న్యూస్:** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో బాగంగా రెడ్డిపల్లి గ్రామంలో తమపై దాడిచేసిన పద్మనాభం మండల జెడ్పీటీసీ సుంకర గిరిబాబు,వారి అనుచరులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం పద్మనాభం మాజీ ఎంపీపి డి .గోపిబాబు విశాఖనగర పోలీసుకమీషనర్ కి ఫిర్యాదు చేసారు. ఈ సంఘటనపై గోపిబాబు అందించిన వివరాలు ప్రకారం తాను పోలింగ్ రోజున కోరాడ నుండి రాత్రి ఎనిమిది గంటల సమయంలో రెడ్డిపల్లి వస్తున్న సమయంలో ప్రాథమిక పాఠశాల వద్ద తమ కారును జెడ్పీటీసీ ఎస్.గిరిబాబు, కారు డ్రైవర్ సీర రాంబాబు, అనుచరులు ఎం. వెంకట్రావు, సుంకర అప్పలరాజు, ఎస్ వెంకట్రావు, ఎస్.గణపతిరావు, సుంకర సుదర్శనబాబు, ఉపసర్పంచ్ సిరిగుడి ఆదినారాయణలు తమపై దాడిచేసి, కారుతాళాలు తీసుకోవడానికి ప్రయత్నించారని గోపిబాబు తెలిపారు. భయంతో తాను కారు అద్దాలు వేసుకుకోకపోతే పెద్ద ప్రమాదం జరిగి ఉండేదని ఆయన అన్నారు. అదే సమయంలో గ్రామంలో ఉన్న మాజీ జెడ్పీటీసీ దామోదరరావు, మాజీ మండల టీడీపీ అధ్యక్షుడు పుప్పాల రమణ ,ఎలక్షన్ బందోబస్తులో ఉన్న పోలీసులు వైసీపీ నాయకులను ఎంత సమర్ధించినా వారు మాటవినలేదని ఆయన కమిషనర్ కి వివరించారు. అయితే తాను టీడీపీ మద్దతుగా ఎన్నికలలో తిరిగారని, అలాగే గతంలో గిరిబాబు ల్యాండ్ పూలింగ్ లో పేద రైతుల నుండి అక్రమంగా కాజేసిన భూములపై పోరాటం చేసినందుకు గతంలోను, ప్రస్తుతం తమపై గిరిబాబు దాడిచేసారని, ఈయనపై పద్మనాభం పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదని ఆయన గోపిబాబు ఆరోపించారు. వీరి వల్ల తమకు ప్రాణభయం ఉందని, వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గోపిబాబు కోరారు.

# అపోలో రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు



**ఆరిలోవ, మే 26, మేజర్‌న్యూస్:** అపోలో హాస్పిటల్ విశాఖపట్నం వారు అత్యంత త్వరితంగా వెలీస్ రోబోటిక్ ఆర్మ్ ఉపయోగించుట ద్వారా 25 మోకాలు మార్పిడి శస్త్ర చికిత్సలను విజయవంతంగా పూర్తిచేసారు. ఈ మైలురాయిని సాధించిన బృందంలో అపోలో ఒకటిగా నిలిచినది. డాక్టర్ వి. రవిచంద్ర ఆధ్వర్యంలో డాక్టర్ రఘు యలవర్తితో కలిసిన బృందం ఈ రోబోటిక్ శస్త్రచికిత్సలు అత్యున్నతంగా నిర్వహించారు. డాక్టర్ రవిచంద్ర మోకాలు మార్పిడి శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించుటలో అత్యంత అనుభవశాలురు. ఈ సందర్భంగా డాక్టర్ రవిచంద్ర మాట్లాడుతూ రోబోటిక్ శస్త్ర చికిత్స సాంప్రదాయ పద్ధతితో పోలిస్తే అత్యంత మెరుగైన ఖచ్చితమైన ఫలితాలు అందిస్తాయని, శస్త్ర చికిత్స సమయం సగటు సుమారు 75 నిముషాలు పడుతుం ది అన్నారు. రోగి త్వరితంగా కోలుకుంటారని ఆయన అన్నారు. అత్యంత వేగవంతంగా 25 రోబోటిక్ శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తిచేసిన బృందంలో తాము నిలిచినందుకు ఆనందంగా, గర్వంగాను ఉంది అన్నారు.

### మాజీ డిప్యూటీ మేయర్

# దాడి సత్యనారాయణకి గౌరవ డాక్టరేట్ ప్రధానం




**విశాఖపట్నం, మే 27, మేజర్‌న్యూస్:** విశాఖ నగరానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు, మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణకు అమెరికా కి చెందిన ఇంటర్నేషనల్ గ్లోబల్ పీస్ యూనివర్శిటీ నుంచి గౌరవ డాక్టరేట్ లభించింది. ఈ మేరకు సంస్థ న్యూఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గతంలో తాను ఐకాన్ సంస్థ ఆధ్వర్యంలో ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా బీష్మ అవార్డును సైతం అందుకున్నట్లు తెలిపారు. అమెరికన్ సంస్థ అయినటువంటి ఇంటర్‌నేషన్ గ్లోబల్ పీస్ యూనివర్శిటీ వారు తాను నగరంలో ప్రజలకు, కళాకారులకు అందిస్తున్న సేవలను గుర్తించి ఈ డాక్టరేట్ అందించారని, అయితే ఈ డాక్టరేట్ రావడం నాకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని ఆయన తెలిపారు. దాడి సత్యనారాయణకు దక్కిన డాక్టరేట్ పట్ల ప్రముఖ నిర్మాత, టీడీపీ సీనియర్ నేత, ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ కంచర్ల అచ్యుతారావు , ఆయన కుమారుడు హీరో ఉపేంద్ర లు ప్రత్యేకంగా దాడి సత్యనారా యణ నిఅభినందిం చారు అదే విధంగా నగరానికి చెందిన పలువురు ప్రముఖు లు, అభి మానులు, స్నేహితులతో పాటు గా ఏపీ మా బృందం అభినందనలు తెలిపారు.

# సర్క్యులర్ రద్దు చేయాలి

**విశాఖపట్నం, మే 27, మేజర్‌న్యూస్:** విశాఖ స్టీల్ ప్లాంట్ యాజమాన్యం ఉక్కు నగరంలో నివసిస్తున్న కార్మికులకు విద్యుత్ ఛార్జీలు పెంచుతూ ఇచ్చిన సర్క్యులర్ రద్దు చేయాలని 78 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి గంగారావు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. నేడు స్టీల్ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉక్కునగరం పరిపాలన భవనం వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. దీనిలో పెద్ద ఎత్తున కార్మికులు యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి డాక్టర్ బి గంగారావు మాట్లాడుతూ కార్మికులపై విద్యుత్ చార్జీల భారాన్ని మోపుతూ యాజమాన్యం తేదీ: 24-4-24 న సర్కులర్ ఇవ్వడం దుర్మార్గమని ఆయన అన్నారు. నేడు స్టీల్ సిఎండి ఈ భారాన్ని మూడు నెలల పాటు వాయిదా వేస్తున్నాను అని చెప్పారని ఆయన అన్నారు. నేడు ప్లాంట్ లో విద్యుత్ ఉత్పత్తిని పూర్తిస్థాయిలో ఉత్పత్తి చేయకుండా వాటిని ప్రైవేట్ వారికి కట్టబెట్టాలని దుర్బుద్ధితోనే ఈ చర్యలు చేపట్టారని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వాల నుంచి విద్యుత్తును కొనుగోలు చేసే పద్ధతులు మూడు ఉంటాయని వాటిలో ప్రధానంగా కర్మాగారం, గృహపుకరణం, వ్యవసాయం వీటికి వేరువేరు పద్ధతులలో విద్యుత్ ఛార్జీలు అమలు అవుతాయని ఆయన వివరించారు. కర్మాగారం కొన్న రేటుకే గృహ వినియోగదారులు చెల్లించాలని యాజమాన్యం చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఆయన అన్నారు. ఇటువంటి అనాలోచిత చర్యలను తక్షణం విరమిచ్చుకోకుంటే ఉక్కునగరంలో ఉన్నత యాజమాన్యం తిరగ లేని స్థితిలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కె విమల, సిపిఎం స్టీల్ డివిజన్ కార్యదర్శి పి శ్రీనివాసరాజు, స్టీల్ సిఐటియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వైటి దాస్, యు రామస్వామి, స్టీల్ సిఐటియు నాయకులు పుల్లారావు, ఆర్ వెంకట్రావు, కె బాలశౌరి, మొహిద్దిన్ స్టీల్ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ ఉపాధ్యక్షులు వివి రమణ తదితరులతోపాటు అధిక సంఖ్యలో మహిళలు, కార్మికులు పాల్గొన్నారు.

### క్రీడాకారులను అభినందిస్తున్న

# వెలగా నారాయణరావు



**నర్సీపట్నం అర్బన్, మే 27, మేజర్‌న్యూస్:** విశాఖ నగరంలో ఈనెల 26వ తేదీన, ఆదివారం, బొత్స కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన గ్రాండ్ మాస్టర్ కరాటే సెమినార్ లో నర్సీపట్నం కుచెందిన 9 మంది క్రీడాకారులు పాల్గొని,జపాన్ కు చెందిన గ్రాండ్ మాస్టర్ టకేసి మసాయమా ఆధ్వర్యంలో కరాటే లో అడ్వాన్స్ టెక్నిక్ లు నేర్చుకోవడంతోపాటుగా, సెమినార్ లో విశేష ప్రతిభ కనబరిచి, ప్రశంసా పత్రాలను సినీ హీరో సుమన్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా నర్సీపట్నం లో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆర్.పి. మార్షల్ ఆర్ట్స్ అకాడమీ చైర్మన్ వెలగా నారాయణరావు, డైరెక్టర్ కలగర్ల నాగజ్యోతి, ప్రముఖ స్విమ్మర్ కలగర్ల సాహితి మరియు క్రీడాకారులతో పాటుగా కోచ్ ఆర్ ప్రసాద్(చిన్నా)ను ప్రత్యేకంగా అభినందించారు.

### తిమ్మరాజుపేటలో ఉపాధి

# హామీ పనులు ప్రారంభం

### అధికారులకు ధన్యవాదాలు తెలియజేసిన తిమ్మరాజుపేట ఉపాధి కూలీలు



**అచ్చుతాపురం, మే 27, మేజర్‌న్యూస్:** మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో ఉపాధి హామీ పనులు కల్పించాలని గత వారం రోజులుగా అధికారులను కలవడంతో పాటు సచివాలయంలో ధర్నా నిర్వహించడంతో సోమవారం అచ్యుతాపురం ఎంపీడీవో కే. సురేష్ కుమార్ ఆదేశాల మేరకు తిమ్మరాజూపేట గ్రామంలో ఉపాధి హామీ పనులు ప్రారంభం చేశారు దీంతో కూలీలు అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ పనులు విఆర్పి రామలక్ష్మి పర్యవేక్షణ చేస్తారని అచ్చుతాపురం మండల ఏపీఓ టి వసంత్ కుమార్ ,టి ఐ ఈ. వెంకట్రావు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు శరగడం శివ బాబు నాయుడు, కర్రి అప్పారావు, కె .జగ్గారావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము ,ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

### ఘనంగా ముగిసిన ఆశీర్వాద,

# సువార్త, స్వస్థత సభలు



**దేవరాపల్లి, మే 27, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం దేవరాపల్లిలో ఈనెల 24, 25, 26 తేదీలలో జరిగిన ఆశీర్వాద, సువార్త, స్వస్థత సభలు ఘనంగా ముగిశాయి. కల్వరి రాక్ చర్చ్, జీసస్ డిసైపుల్స్, ఫెలోషిప్ కన్వీనర్ బ్రదర్ యు.జె ప్రశాంత్ కుమార్ (చిన్ను) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సభలకు విశేష ఆదరణ లభించింది. తెలిపారు. శుక్ర,శని ఆదివారాలలో స్థానిక రాజేశ్వరి గ్రౌండ్స్ పెట్రోల్ బంక్ పక్కన ఈ స్వస్థత మహాసభలు ప్రతిరోజు రాత్రి 6:30 గంటల నుంచి జరుగాయి. ఈ కార్యక్రమంలో ప్రసంగికులు సాహెూ హ్యారిగోమ్స్ (కోయంబత్తూర్) , వర్షిప్ సిస్టర్ ప్రసన్న పాల్గొన్నారు. మూడు రోజులు పాటు జరిగే ఆశీర్వాద, సువార్త, స్వస్థత సభలలో ప్రజలపై పరిచర్యలో శక్తివంతమైన పరిశుద్ధాత్మ కుమ్మరింపుబడుటకు ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రోగ్రాం కన్వీనర్ ప్రశాంత్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరులు బి సాల్మన్ రాజ్, ఎస్.డేవిడ్ రాజ్, వి.జాన్ పాల్, ఆర్.దేవరాజ్, జి.పాల్ రాజ్, ఎస్. మోజస్, జి. టైటస్ తదితరులు పాల్గొన్నారు.

### రాంజ్యాంగ హుక్కు ప్రకారం

# దళితుల భూములను పరిక్షించండి

### యూపీఎస్సీ పూర్వ చైర్మన్ ఆచార్య కేఎస్ చలం



**విశాఖపట్నం, మే 27, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్రలో బయటి వ్యక్తుల ద్వారా దళితుల డి ఫారమ్ భూములను స్వాధీనం చేసుకోవడం, ఆక్రమించడం లాంటి అక్రమాలు ,భూ కుంభకోణంపై విచారణ జరిపి భూములు కాపాడాలని కోరుతూ జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కు, మరియు రాష్ట్ర గవర్నర్ కు ఉత్తరాంధ్ర అధ్యయ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ విసి, యుపిఎస్సి పూర్వ చైర్మన్ ఆచార్య కె యస్.చలం మేమోరాండం పంపించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. షెడ్యూల్డ్ కులాలు మరియు ఇతర బలహీన వర్గాల అసైన్డ్( డి ఫారం పట్టా) భూములను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారుల ప్రమేయంతో కబ్జా చేయడంలో తీవ్రమైన భూ కుంభకోణం జరిగిందని మీ దృష్టికి తీసుకురావాలను కుంటున్నాము. దళితుల భూములను కొనుగోలు చేయడంలో మంత్రులు, అధికారులు తదితరుల ప్రమేయం ఉందన్న ఆరోపణలు, ప్రత్యారోపణలకు తావివ్వడం మా ఉద్దేశం కానప్పటికీ, అనుమానాస్పద విధానాల ద్వారా ఈ దుర్వినియోగాన్ని అరికట్టాలని కోరుతున్నాము. వాస్తవానికి, ఆంధ్రప్రదేశ్‌లో దళితుల భూముల అమ్మకాలను చట్టబద్ధం చేసే ప్రక్రియ మొత్తం ఎన్నికలకు ముందు జరిగింది. ఇప్పుడు ఈ ప్రాంతంలో ఎన్నికలు ముగిసిన తర్వాత రికార్డుల్లో నమోదు చేయడం, రిజిస్ట్రేషన్లు చేయబడుతున్నాయి. బ్రిటీష్ ఇండియా కాలంలో జమీందారీ వ్యవస్థ ఉత్తరాంధ్రలో మాత్రమే ఉందని , 1948లో దాని రద్దు చేసిన తర్వాత మిగులు భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు క్రమబద్ధమైన పరిష్కారం కనిపించలేదనే విషయాన్ని మీ దృష్టికి తీసుకు వస్తున్నాం. ఈ ప్రాంతంలోని దళితులు 2008 నాటికి దాదాపు 8000 ఎకరాలు అన్యాక్రాంతమయ్యాయి. వాటిని బయటి వ్యక్తులు స్వాధీనం చేసుకున్నారు. దీనిని అరికట్టాలి, దళితులు , ఇతర పేదలకు ఎన్ సిఎస్ సి వంటి ఏజెన్సీ ద్వారా రక్షణ కల్పించాలని మేము విజ్ఞప్తి చేస్తున్నాము. లబ్ధిదారునికి ఒకసారి ఇచ్చిన భూములను దళితేతరులకు విక్రయించరాదని, అమ్మడమే చట్టవిరుద్ధమని చట్టం, రాజ్యాంగ నిబంధనలు చెబుతున్నాయి. కాబట్టి దళితుల భూములను అమ్మడం, కొనడం అనే సమస్య తలెత్తకూడదు. నిరుపేద దళితులకు బంజర్ భూముల పంపిణీ, భూమి కొనుగోలు పథకం మొదలైన ఉదాత్తమైన లక్ష్యాన్ని పరిగణనలోకి తీసుకోకుండా, జాతీయ కమిషన్‌కు కూడా తెలియజేయకుండా అధికారంలో ఉన్న ప్రభుత్వం ఈ నిబంధనను సడలించినట్లు కనిపిస్తోంది. నిరుపేద దళితుల అవసరాలను గుర్తించి ప్రభుత్వం 'ల్యాండ్ బ్యాంక్' పథకం పేరుతో ఒక విధానాన్ని రూపొందించింది. దళితుల కోసం ఇతరుల నుండి భూములను కొనుగోలు చేయండి, వీలైనప్పుడల్లా పేద దళితులకు అలాంటి భూములను పంపిణీ చేయండి. భూమి యాజమాన్యం దళితులకు గుర్తింపు, ఆత్మగౌరవం మరియు ఆర్థికాభివృద్ధిని అందిస్తుంది .కాబట్టి ఎస్ సి పి వంటి పథకాన్ని ప్రాధాన్యతగా గుర్తించండి. ఇది ఆంధ్రప్రదేశ్‌లో అమలుచేయనట్లు కనిపిస్తోంది. అందువల్ల ఆంధ్రప్రదేశ్‌లోని పాత విశాఖపట్నం, విజయనగరం మరియు శ్రీకాకుళం తదితర జిల్లాల్లోని పేద దళితులకు న్యాయం చేయాలని మేము కమిషన్‌ను కోరుతున్నాము.

# కాయ్ రాజా కాయ్

## - ఎన్నికలు ఫలితాలపై జోరుగా పందాలు
## - అభ్యర్ధుల గెలుపు పై కోటి ఆశలు

**పలాస/మందస, మే 27, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలకు సంభందించి తెలుగుదేశం పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కాయి రాజా కాయ్ అంటూ పందాలు కోస్తు గెలుపు మాదంటూ మాదేని భీమా వ్యక్తం చేస్తున్నారు ఏది ఏమైనప్పటికీ ఏమైనప్పటికీ హెూమ్ ఓటింగ్, పోస్టల్ ఓటింగ్, చివరగా ఈ వీ ఎమ్ ఓటింగ్ వెరసి పోలింగ్ పూర్తయిపోయింది. ప్రజలు వారికి మంచి చేస్తారు అని నమ్మిన పార్టీలకి ఓట్లు వేసేశారు. గెలుపెవరిది అనేది తెలియాలంటే జూన్ 4 వా తేది వరకు వేచియుండక తప్పదు. అయినప్పటికీ గెలుపు మాదే నంటూ అధికార, ప్రతిపక్ష పార్టీ నేతలు పొటా పోటీగా విలేకరుల సమావేశాలు నిర్వహించిమరీ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇదీలా ఉండగా సెకండ్ గ్రేడ్ నాయకులు కాస్త అడుగు ముందుకు వేసి గెలుపు మాధేనంటూ పందాలు కూడా పోటాపోటీగానే వేసుకుంటున్నారని బోగట్టా. శ్రీకాకుళం జిల్లా పరిధిలో అసెంబ్లీ నియోజకవర్గాలు అండగా ఒక పార్లమెంట్ స్థానం ఉంది. వీటిలో కూటమి నుంచి పోటీ చేసిన అభ్యర్థులతో పాటు ఎంపి అభ్యర్థి కూడా గెలుపు మాదే నంటూ మెజారిటీ వస్తుంది అని కూటమి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ నుంచి బరిలో నిల్చున్న గౌతు శిరీష కూడా విలేకరుల సమావేశం నిర్వహించి గెలుపు కూటమిదే అని ప్రకటించారు. దీంతో కూటమిలోని సెకండ్ గ్రేడ్ నాయకుల్లో ఊపు వచ్చి లక్షల్లో పందాలు కాసేస్తున్నారు. అధికార వైఎస్ఆర్సీపీ ఎంఎల్ఏ అభ్యర్థి డాక్టర్ సిదిరి అప్పలరాజు కూడా ఎన్నికల్లో తమకు సహకరించిన క్యాడర్ కి కృతజ్ఞతలు తెలుపుతూ ఎన్నికల్లో గెలుపు అధికార వైఎస్ఆర్సీపీదేనని, రాష్ట్రంలో మరోసారి జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ఇంకేముంది ఇక్కడ కూడా పందెం రాయుళ్లు తక్కువేమీకాదంటూ ఎదురు పందాలతో రెచ్చిపోతున్నారు. వాస్తవానికి ఎన్నికలకు సంభందించి పోలింగ్ పూర్తయిపోయింది. ఇక్కడ పందెం కాసినప్పటికి జూన్ 4 వా తేది ప్రకటించిన ఫలితాలే ఫైనల్ కానీ ఎన్నికల ఫలితాల పై అధికార, ప్రతిపక్ష కూటమి పార్టీలు పలు సర్వేలు ఎవరికి వారు చేయించుకోవడం గెలుపు వారిదేనంటూ సోషల్ మీడియా వేదికగా వాట్సాప్ గ్రూపుల్లో చక్కర్లు కొట్టడంతో పందెం రాయుళ్లు రెచ్చిపోతున్నట్లు తెలుస్తుంది. అధికార పార్టీ గడచిన ఐదేళ్లలో చేసిన దోపిడీ, అవినీతి పరిపాలన చేసిందంటూ కూటమి పార్టీలు ఉవ్వెత్తున ప్రచారాలు చేసి ఓటు బ్యాంక్ ను తమకు అనుకూలంగా మార్చుకున్నాయని కూటమి పార్టీ నేతలు చెబుతున్నారు. కాగా అధికార పార్టీ ఎన్నడూ లేని విధంగా సంక్షేమం అమలు చేసిందని, కరోనా వంటి కష్ట కాలంలో కూడా ప్రజలకు అందుబాటులోకి వాలంటీర్ వ్యవస్థను పెట్టీ సేవందించిందని అధికార పార్టీ నాయకులు చెప్పుకుంటూ ఓటర్లకు తెలియజేసి అధిక శాతం ఓట్లను సాధించిందని అధికార పార్టీ నేతలు అంటున్నారు. అయితే తమకు వచ్చిన ఓటు అనే ఆయుధాన్ని ప్రజలు ఎప్పుడు సరియైన ఆలోచనతోనే ఉపయోగించి సమర్ధులైన నాయకులను ఎన్నుకుంటారనేది జగమెరిగిన సత్యం. మరి విచ్చలవిడిగా అడ్డదారిలో సంపాధించేద్దాం అనుకుంటున్న పందాలు కాస్తున్న పందెం రాయుళు ళ్ళ మరొక్కసారి ఆలోచన చేసుకోండి. ఓటర్ నాడి పట్టడం అంత ఈజీ కాదు సుమా!

# జీడి రైతాంగాన్ని ఆదుకోవాలి

## ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు మామిడి భీమారావు



**పలాస/మందస, మే 27, మేజర్‌న్యూస్:** జీడి రైతాంగాన్ని తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని మార్కెట్ మాయాజాలం నుండి రైతాంగాన్ని కాపాడాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు మామిడి. భీమారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పలాస ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఏవో కి వినతిపత్రం సమర్పించారు. మార్కెట్ లో పిక్కల రేటు ఎంతుందో రైతులకు తెలియకుండా ఇప్పటివరకు ఎందుకు గోప్యత పాటించారని ఆయన ప్రశ్నించారు. 16 వేల రూపాయలకు మద్దతు ధర కల్పించాలని గత కొంతకాలంగా ఉద్యమాలు చేస్తున్నప్పటికీ పాలకులు గానీ ప్రభుత్వ అధికారులు కానీ ఎందుకు పట్టించుకోవడం లేదు. నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన మండిపడ్డారు. రైతాంగం సంక్షోభంలో ఉంది వ్యవసాయ రుణాలు మాఫీ చేయాలి. జీడి రైతులకు ఇచ్చిన పంట రుణాలు మాఫీ చేయాలి. కొత్త రుణాలు మంజూరు చేయాలి. ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలి. ఇప్పటికీ గ్రామాల్లో 10,500 నుండి 11500 మధ్యన ఒక్కొక్క గ్రామంలో ఒక్కొక్క రేటు ఇస్తున్నారు. ఇలా రైతులని మధ్య దళారులు, వ్యాపారులు మోసం చేస్తున్నారు. ప్రభుత్వ అధికారులు మార్కెట్ ధర ఎంతుందో ప్రకటన చేయాలి. అంతేకాదు స్వదేశీ రైతుల పిక్కలు పూర్తయ్యేంతవరకు విదేశీ జీడిపెక్కలను దిగుమతిని నిషేధించాలి. పలాసలో లక్షలాది మంది రైతాంగానికి వ్యవసాయ కార్మికులకు ఉపాధినిస్తున్న జీడి కార్మికులకు ఉపాధినిస్తున్న ముడి సరుకు అందిస్తున్న రైతాంగాన్ని ఆదుకోకపోతే పరిశ్రమలు, వ్యాపారులు, పరిశ్రమ మీద ఆధారపడ్డ వారందరూ కూడా సంక్షోభంలోకి నెట్టు వేయబడతారు. అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి వంకల పాపయ్య పలాస కేంద్రంగా జీడి పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ రైతాంగం చేస్తున్న న్యాయమైన పోరాటాన్ని బలపరచాలని భారత్ కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు జిల్లా కన్వీనర్ జుత్తు. వీరాస్వామి డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్ చంద్రయ్య కోదండరావ్ మాధవరావు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా పుస్తకపఠనం

## - గ్రంధాలయ నిర్వాహకులు మధుసూదనరావు
## - గ్రంథాలయంలో కొనసాగుతున్న వేసవి విజ్ఞాన శిబిరం



**గరుగుబిల్లి, మే 27, మేజర్‌న్యూస్:** గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరము కార్యక్రమంలో భాగంగా సోమవారం విద్యార్థులకు పుస్తక పఠనం కార్యక్రమంను నిర్వహించారు. సద్వినియోగం చేసుకోవాలని శాఖా గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూదన రావు అన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈమేరకు స్టోరీ టెల్లింగ్ లో భాగముగా సోమవారం పరవస్తు చిన్నయ్యసూరి రచించిన మిత్రలాభం, మిత్రభేదం కథలు విద్యార్థులకు చదివి వినిపించారు. అదేవిధంగా క్రీడా పోటీల్లో భాగంగా చదరంగం క్యారం బోర్డు తదితర ఆటల పోటీలను నిర్వహిం చామని శాఖా గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూద నరావు తెలిపారు. అదేవిధంగా ప్రతిరోజు వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా మధుసూద నరావు పేర్కొన్నారు. ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కార్యక్రమంను నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈవేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొంటు న్నారని పేర్కొన్నారు. ఈకార్యక్రమములో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రాయితీలు ప్రతి ఒక్క దివ్యాంగ
# విద్యార్థులకు అందించడమే లక్ష్యం

## సహిత విద్య జిల్లా సమన్వయకర్త శకుంతల



**రావికమతం, మే 27, మేజర్‌న్యూస్:** దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేస్తున్న రాయితీలు ప్రతి ఒకరికి అందాలన్నదే లక్ష్యంగా పనిచేస్తున్నామని సహితి విద్యా జిల్లా సమన్వయకర్త శకుంతల తెలిపారు. సోమవారం మండల భవిత కేంద్రం సిబ్బందితోపాటు మరుపాక గ్రామాన్ని జల్లెడ పట్టారు ఈ సందర్భంగా రావి జాన్ చైతన్య 6, రావి నవ్యశ్రీ లు దివ్యాంగ విద్యార్థులు అయినప్పటికీ ఇంతవరకు ప్రభుత్వం నుంచి ఎటువంటి రాయితీలు పొందలేదని గుర్తించారు. ఈ సందర్భంగా ఆమె విలేఖరులతో మాట్లాడుతూ మే ఒకటో తేదీ నుంచి జూన్ 9 వరకు జిల్లాలో అన్ని గ్రామాలలో పర్యటించి ప్రభుత్వ గుర్తింపు లేని దివ్యాంగ విద్యార్థులను గుర్తిస్తామన్నారు. ఇంతవరకు తమ సిబ్బంది జరిపిన పర్యటనలో కొత్తగా 325 మంది దివ్యాంగ విద్యార్థులను గుర్తించమన్నారు. ఇప్పటికే జిల్లాలో గుర్తించిన 2583 మంది దివ్యాంగు విద్యార్థులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు 2023 -24 విద్యా సంవత్సరానికి జిల్లాలో 281 మందికి నెలకు 3వేలు రూపాయలు చొప్పున 8 లక్షల 43 వేల రూపాయలు ఎస్కర్ట్ అలవెన్స్ మంజూరు చేసామన్నారు 425 మంది దివ్యాంగ విద్యార్థులకు ఏడాదికి 36వేలు చొప్పున 12 లక్షల 75 వేల రూపాయలు ట్రాన్స్పోర్ట్ అలవెన్స్ విడుదల చేసామన్నారు. ఇంటి వద్ద ఉన్న 110 మంది దివ్యాంగులకు నెలకు 3వేల రూపాయలు చొప్పున మూడు లక్షల 30 వేల రూపాయలు నిధులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. 669 మంది దివ్యాంగ బాలికలకు 13 లక్షల 38 వేల రూపాయలు అందించమన్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ తలుపులు బ్రహ్మాజీ, ప్రత్యేక ఉపాధ్యాయులు జగన్నాథ నాయుడు,మహాలక్ష్మి నాయుడులు పాల్గొన్నారు

## మధ్యాహ్నం భోజన పథకం నిర్వాహకులకు
# వంటలపై రెడ్డిపల్లిలో శిక్షణ



**పద్మనాభం, మే 27, మేజర్‌న్యూస్:** మండలంలో రెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం హెచ్.ఎం.ఎం.సన్యాసిరావు ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజన పథకం నిర్వాహకులకు నాణ్యమైన వంటలపై జిల్లా విద్యా శాఖ కార్యాలయ ప్రతినిధి ఎ.ఎ.జ్యోతి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి నిర్వాహకుల నుండి విశేష స్పందన లభించింది. తీవ్రమైన ఎండలతో అధిక మంది నిర్వాహకులు రారని అధికారులు అంచనా వేసుకున్నారు. దీంతో అధిక మంది రావడంతో అధికారులు ఆశ్చర్య పోయారు. అయితే వచ్చేనెల ప్రారంభం కాకునున్న విద్య సంవత్సరంలో రుచికరమైన వంటలు ఎలా చేయాలో తెరపై వీడియోల ద్వారా శిక్షణ ఇచ్చారు.అలాగే పిల్లలకు వడ్డించే సమయంలో ఓర్పు, సహనం పాటించాలని సూచించారు. అలాగే మధ్యాహ్నం భోజనంపై పిల్లల తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాలని ఆమె సూచించారు.

# దుంబ్రిగుడ గ్రంధాలయంలో ఆటల పోటీలు



**దుంబ్రిగుడ, మే 27, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన దుంబ్రిగుడ లోని శాఖ గ్రంథాలయంలో సోమవారం గ్రంథాలయ అధికారిని శెట్టి సునీత ఆధ్వర్యంలో ఇక్కడి బాలబాలికలతో క్విజ్, ఆటల పోటీలను నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ అధికారుల ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న వేసవి క్రీడా పోటీల్లో భాగంగా ఇక్కడి శాఖా గ్రంథాలయంలోని వచ్చేనెల 7 వరకు వివిధ రకాల క్రీడా పోటీలను నిర్వహిస్తామన్నారు. ప్రతిరోజు నిర్వహిస్తున్న ఈ క్రీడా పోటీల్లో హాజరై క్రీడా నైపుణ్యాలను చాటి చెప్పే బాల బాలికలకు వేసవి క్రీడా పోటీల ముగింపు దినాన జ్ఞాపిక బహుమతులను అందజేస్తామని గ్రంథాలయ అధికారిని సునీత పేర్కొన్నారు. తాము నిర్వహిస్తున్న ఈ క్రీడా పోటీల్లో బాలబాలికలు పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

# నిషేధిత హెచ్ టీ ప్రత్తి విత్తనాలు వాడరాదు

## మండల వ్యవసాయ అధికారి కే. శిరీష



**బాడంగి, మే 27, మేజర్‌న్యూస్:** మండలం లోని ప్రత్తి రైతులు నిషేధిత హెచ్ టి ప్రత్తి(హేర్బిసైడ్ టోలరెంట్ )విత్తనాలు వాడరాదు అని అలా ఎవరైనా హెచ్ టి ప్రత్తి సాగుచేసినచో అట్టి వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని మండల వ్యవసాయ అధికారిని కే శిరీష అన్నారు సోమవారం ఆమె బొత్సవానివలస గ్రామ పత్తి రైతులతో హెచ్ టి ప్రతి విత్తనాల గురించి అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేవలం లైసెన్స్ ఉన్న షాప్ ల నుండి మాత్రమే ప్రత్తి విత్తనాలు, పురుగుమందులు, కలుపు మందులు కొనాలని, వాటికీ తగిన బిల్లు లు కూడా రైతులు తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు.. గ్లయిఫోసెట్ కలుపు మందు నిషేదించడం జరిగింది కావున ఆ కలుపు మందు ని ఎవరు వినియోగించిన, క్రయవిక్రయలు చేసిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని చెప్పారు మండలం లో ఉన్న అన్ని రైతుభ రోసా కేంద్రాలలో ప్రభుత్వ రాయితీ 50% పోనుపచ్చిరొట్ట విత్తనాలు జీలుగ 10s ి లోలు బ్యాగ్ 440/-కట్టె జనము10కిలోలు440/- పిల్లి పెసర-8కిలోలు -536/- కు అందుబాటులో ఉన్నాయని కావాల్సిన రైతులు సంబంధిత రైతుభరోసా కేంద్రాలు లో డి కృషి విధానం లో బయోమెట్రిక్ వేసి పేమెంట్ చేసి రాయితీ మీద వ్యవసాయ శాఖ అందిస్తున్న విత్తనాలు పొందాలని ఆమె కోరారు ఈ కార్యక్రమం లో ఆమె తో పాటు ఎ ఇ ఓ పుష్పలత విహెచ్ఎ భారతి రైతులు పాల్గొన్నారు.

# మమ్మురంగా ఉపాధి హామీ పథకం పనులు



**వంగర, మే 27, మేజర్‌న్యూస్:** వంగర మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు హెూల్డర్స్ కు పనులకు ఏ ఆటంకం కలగకుండా ఉండేందుకు సిబ్బంది అన్ని విధాల కూలీలకు పనులు కల్పించడం కొరకు అన్ని విధానం కృషి చేస్తున్నారు. పని ప్రదేశాల్లో కూలీలకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. కూలీలకు ఎండల తీవ్రత నుండి ఇబ్బందులు కలగకుండా పనులు జరిగే ప్రదేశాల్లో పాకలు, పందిళ్లు వంటి ఏర్పాటు చేయించి, ఎండల తీవ్రత నుండి ఉపశమనం కల్పిస్తున్నారు. అలాగే కూలీలకు ఇబ్బందులు లేకుండా, మంచినీటి ఎద్దడి ఏర్పడకుండా దాహార్తిని తీరుస్తున్నారు. వీటితోపాటు పని ప్రదేశాల్లో ఇంకా ఏమైనా ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు కల్పించడం కొరకు సిబ్బంది ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉంటున్నారు. పనులు జరిగే ప్రదేశాల్లో ఇన్చార్జి ఏపిఓ తో పాటు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరుపుతున్నారు.

# బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో ప్రవేశాలకు
# 29న కౌన్సిలింగ్ జరుగుతాయి

**నెల్లిమర్ల, మే 27, మేజర్‌న్యూస్:** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకులం బాలికలు పాఠశాలలో ప్రవేశాలకు మిగిలిన సీట్లకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఉషారాణి తెలిపారు నెల్లిమర్ల లో ఈ నెల 29న బుధవారం 5వ తరగతి లో మిగిలి వున్నా సీట్లు కు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు, 31న శుక్రవారం ఇంగ్లిష్ మీడియం లో ప్రవేశాలకు ఇంటర్ ప్రథమ సంవత్సరం సి ఈ సి గ్రూపులో మిగిలివున్నా సీట్లు కు జిల్లా సమన్వయ అధికారి టి పద్మాజ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ఆమె తెలియజేశారు. ఆసక్తి గల విద్యార్థులు ఆధార్, కుల, ఆదాయ, ధ్రువపత్రం లతో నిర్ణయించిన తేదీలలో ఉదయం 9 గంటలకు హాజరు కావాలని ,ఎంట్రన్స్ వ్రాసే వాళ్లకు.మొదటి ప్రాధన్యత ఇస్తామని ప్రిన్సిపాల్ ఉషా రాణి అన్నారు.

# అవంతి పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ అచీవర్స్‌డే వేడుకలు




**మాకవరపాలెం, మే 27, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం అవంతి పాలిటెక్నిక్ కళాశాలలో శిక్షణ, ఉపాధి కల్పన విభాగం ఆధ్వర్యంలో జాబ్ అచీవర్స్‌డే పేరుతో ఉద్యోగ విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సూర్యవర్ధన్ ఇంటిగ్రేషన్ లిమిటెడ్ ఎండి పెట్ల శేషుకుమార్, అల్యూమినియం ఇండస్ట్రీ మేనేజర్ ఆర్ఎ.నాయుడు పాల్గన్నారు. ఈ కార్యక్రమంలో అవంతి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.ప్రసాదరావు మాట్లాడుతూ విద్యార్థులకు లక్ష్యాలను సాధించాలనే కోరిక ఉంటే సరిపోదని, లక్ష్యాలను సాధించడానికి నిరంతరం కృషి చేయాలని కోరారు. అలాగే ఉద్యోగాలను సాధించిన విద్యార్థులను అభినందించారు. సూర్యవర్దన్ ఇంటిగ్రేషన్ పెట్ల శేషుకుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల విజయాన్ని కోరుకుంటారని, అందుకు గాను ప్రతీ విద్యార్ధి తమ మీద పెట్టుకున్నా నమ్మకాన్ని విద్య, ఉద్యోగంలో విజయం సాధించడం ద్వారా నిజం చేయాలని కోరారు. అలాగే విద్యార్థులు విషయ పరిజ్ఞానంతో పాటు ఆచరణ్మాక పరిజ్ఞానం ఉన్నప్పుడే ఉద్యోగాలు సాధించగలరని చెప్పారు. అత్యుత్తమ కంపెనీలలో ఉద్యోగాలు పొందిన విద్యార్థినీ విద్యార్థులకు ముఖ్య అతిధులు ఉద్యోగ నియామక పత్రాలు అందజేసి అభినందించారు. అనంతరం ముఖ్య అతిధులను ప్రిన్సిపాల్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వివిధ శాఖల అధిపతులు, టిపిఒ దుర్గారావు, అధ్యాపకులు ఏవో డానియల్ రాజు, 250 మంది వద్యార్థులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న గ్రంథలయ వేసవి శిబిరాలు



**అచ్చుతాపురం, మే 27, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం శాఖా గ్రంథాలయంలో సోమవారం వేసవి విజ్ఞాన శిక్షణలో భాగంగా డిగ్రీ విద్యార్థులకు స్టోరీ లపై అవగాహన తెలియజేశారు. ఈ కారక్రమంలో గ్రందలయ అధికారి డి.కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజలనోట గిడ్డి ఈశ్వరి గెలుపు మాట

## టీడీపీ ఎస్. టి. సెల్ రాష్ట్ర కార్యదర్శి గబ్బాడ సింహాచలం



**పాడేరు, మే 27, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గంలో బీజేపీ టీడీపీ జనసేన కూటమి అభ్యర్ధి గిడ్డి. ఈశ్వరి తప్పకుండా విజయం సాధిస్తుందని టీడీపీ ఎస్. టి. సెల్ రాష్ట్ర కార్యదర్శి గబ్బాడ సింహాచలం అన్నారు. ఈ సందర్బంగా ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ.... ఈ నెల 13 తేదీన జరిగిన ఎలక్షన్ తర్వాత తను సోమవారం తిరిగిన పంచాయతీలు గ్రామాలలో ఓట్లు వేసిన ప్రజలతో వాళ అభిప్రాయాలను తెలుసుకొనగా ప్రతి ఓటర్ నోట గిడ్డి ఈశ్వరి గెలుపు ఖాయమని పాడేరు నియోజకవర్గంలో గిడ్డి ఈశ్వరి రెండవసారి ఎమ్మెల్యే కాబోతున్నారనీ ,మేము అభివృద్ధి కావాలి అంటే ఎమ్మెల్యేగా ఈశ్వరి ఉండాలని అందుకే ఓటు సైకిల్ కె వేశామని అక్కడ ప్రజలు చెప్పారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు మీమీ ఊళ్లలో ఎన్టీఆర్ పక్క ఇల్లులు, స్కూళ్లు, కమ్యూనిటీ భావనాలు, గ్రావిటీ ద్వారా మంచినీరు, సబ్సిడీ విద్యుత్, విత్తనాలు, అనేక రకాల రేషన్ సరుకులు, వ్యవసాయ వడ్డీ లేని రుణాలు, పిల్లలకు ఉచిత కార్పొరేట్ స్కూలు సీట్లు, ఎస్టీ సబ్ ప్లాన్ ట్రైకార్ లోన్లు ద్వారా వాహనాలు ఇలా చెప్పుకుంటూ పోతే గిరిజన అభివృద్ధికి చంద్రబాబు నాయుడు పెద్ద పీట వేశారని అన్నారు. ఇవే సంక్షేమాలు ఈ 2024 సంవత్సరం జూలై నెల నుండి మళ్లీ కొనసాగుతుందని జగన్మోహన్ రెడ్డి ఆపేసిన పథకాలను మళ్లీ కొనసాగించేలా చేస్తారని ఆయన అన్నారు కార్యక్రమంలో టీడీపీ నాయకులు తుడుము శ్యాం, బొడ్డ సుధాకర్ టి శ్రీను, కిల్లో గాసి కొర్ర అప్పన్న గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం
# సిబ్బంది అవకతవకలపై ఫిర్యాదు



**రావికమతం, మే 27, మేజర్‌న్యూస్:** ఉపాధి కూలీలనుంచి లంచం డిమాండ్ చేస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని టి. అర్జాపురం గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు సోమవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. తమ గ్రామానికి చెందిన ఉపాధి పథకం సిబ్బంది లంచం ఇచ్చిన కూలీలకు వారానికి ఆరు రోజులు మస్టర్లు వేస్తున్నారని, లంచం ఇవ్వని కూలీలకు వారం రోజులు పనిచేస్తే నాలుగు రోజులు మాత్రమే ఉపాధి సిబ్బంది మస్టర్లు వేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై సిబ్బంది నిలదీయాగ ప్రతి వారానికి ఒక్కొక్క ఉపాధి కూలి నుంచి వంద రూపాయలు వసూలు చేయాలని పై అధికారుల నుంచి తమపై ఒత్తిడి ఉందని గ్రామానికి చెందిన ఫీల్డ్ సిబ్బంది తెలుపుతున్నారని కూలీలు ఫిర్యాదులో వివరించారు. జూన్ 4 వరకు 144 సెక్షన్ అమలులో ఉన్నందున ధర్నాలు నిషేధించామని రావికమతం ఎస్సై ధనుంజయుడు మండల పరిషత్ లో నిరసన తెలుపుతున్న కూలీలను హెచ్చరించారు. అవకతవకలపై ఇరువురు కూలీలు ఎండిఓ కు ఫిర్యాదు చేసుకో వచ్చని ఎస్సై తెలిపారు. దీంతో మండల పరిషత్తు సూపర్డెంట్ సన్యాసిరావుకు ఉపాధి కూలీలు ఫిర్యాదు చేసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

# సన్యసమ్మ తల్లి ఒడ్డు పండుగ వాయిదా



**దేవరాపల్లి, మే 27, మేజర్‌న్యూస్:** వచ్చే నెల 4న జరగాల్సిన స్థానిక గ్రామ దేవత పండుగను వాయిదా వేసినట్లు గ్రామ పెద్దలు నిర్ణయించారు. సన్యాసమ్మ తల్లి ఆలయ ధర్మకర్త వరదపురెడ్డి సన్యాసినాయుడు ( లలితా నాయుడు) అధ్యక్షతన రామాలయంలో సోమవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. గ్రామ పెద్దలతో ఏర్పాటు చేసిన సమావేశంలో వచ్చేనెల జూలై 4వ తేదీన జరగవలసిన సన్యాసమ్మ తల్లి ఒడ్డు పండగ ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున,అదే రోజు ఓట్ల లెక్కింపు ఉన్నందున పోలీసులు సూచన మేరకు పండగను జూన్ 18న జరుపుకోవాలని నిర్ణయించారు. గ్రామ ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి జూన్ 18వ తేదీన అమ్మవారికి పసుపు,కుంకమలు ఇచ్చుకోవాలని ఆలయ ధర్మకర్త లలిత నాయుడు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ వరదపురెడ్డి సింహాచలం నాయుడు, ఎల్లేటి కరుణాకర్ నాయుడు, జెసిఎస్ మండల కన్వీనర్ కె.వి రమణ, చొక్కాకుల రమణ, జాగరపు అబద్ధం తదితరులు పాల్గొన్నారు.

# శాఖ గ్రంధాలయంలో వేసవి శిబిరాలు



**కే కోటపాడు, మే 27, మేజర్‌న్యూస్:** కే కోటపాడు స్థానిక గ్రంథాలయంలో వేసవి శిబిరంలో ఉత్సాహంగ పిల్లలు పాల్గొన్నారని వారికి పుస్తక పఠనం, కథలు రాయడం, ఇంగ్లీష్ గ్రామర్ నేర్పించడం జరిగిందని గ్రంథాలయ శాఖ అధికారిని సౌమ్య సోమవారం స్థానిక విలేకరులకు తెలియజేశారు. ఈ గ్రంథాలయ శాఖ వేసవి శిబిరాన్ని పిల్లలు, విద్యార్థులు అందరూ వినియోగించుకోవాలని, తల్లిదండ్రులు కూడా పిల్లలకు ప్రోత్సహించి గ్రంథాలయానికి పంపించాలని తద్వారా పిల్లలు మంచి జ్ఞానాన్ని పెంపొందించుకుంటారని సౌమ్య తెలిపారు.

# 80 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు



**సారవకోట, మే 27, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గం సారవకోట మండలంలో ఇప్పటివరకు 80-డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు , బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన వారిపై 30 కేసులు నమోదు చేయడం జరిగింది.అని సబ్ ఇన్స్పెక్టర్ అప్పారావు తెలిపారు బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన, మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసులు నమోదు చేయడం జరుగుతుంది.కావున మద్యం త్రాగి వాహనాలు నడిపిన బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన వారిపై కేసులు నమోద చేస్తామని ఆయన తెలిపారు.

# శిదిలమైన వంతెన రక్షణ గోడతో ఆందోళన



**గొలుగొండ, మే 27, మేజర్‌న్యూస్:** గొలుగొడ మండలం కృష్ణదేవిపేట మీదుగా చింతపల్లి వెళ్లే దారిలో అల్లూరి పార్కు వద్ద వంతెన ప్రహారీ గోడ శిధిలావస్థకు చేరింది. దీంతో రాకపోకలు సాగించే ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. పలుమార్లు ప్రయాణికులు ప్రమాదాలకు గురైన సంఘటనలు ఉన్నాయి. ఆర్‌అండ్‌బి అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని ఆ గ్రామస్థులు వాపోతున్నారు. రక్షణ గోడ మరమ్మత్తులకు సుమారు రూ. 50వేలతో అవుతుందని, దీనిపై కూడా అధికారులు దృష్టిసారించకపోవడం శోచనీయమని వాపోతున్నారు.

# లింగాల ఉషా మధుబాబు కుటుంబాన్ని పరామర్శించిన సిరిపురం తేజేశ్వరరావు



**పాతపట్నం, మే 27, మేజర్‌న్యూస్:** పాతపట్నం మండలం లింగాల వెంకట మధు, ఏడి, లింగాల సుధాకర్ వారి తండ్రి కీ.శే. లింగాల విజయరత్నం ఎంబీబీఎస్ శుక్రవారం స్వర్గస్తులైన విషయాన్ని తెలుసుకొని పాతపట్నం నియోజకవర్గం బిజెపి సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు, వారి ఇంటికి వెళ్ళి కి.శే. లింగాల విజయ రత్నం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. పాతపట్నం మండలం జడ్పిటిసి సభ్యులు లింగాల ఉషారాణి మధు బాబు లను పరామర్శించారు ఆయన తో పాటు సరాలి సర్పంచ్ పడాల షణ్ముఖరావు, లింగాల వెంకటకృష్ణ, మామిడి చిన్నబాబు తదితరులు ఉన్నారు.

# గ్రంధాలయంలో నెహ్రూ వర్ధంతి వేడుకలు



**తెర్లాం, మే 27, మేజర్‌న్యూస్:** స్థానిక గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం భాగం లో సోమవారం భారత మాజీ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ అధికారి సి హెచ్ కృష్ణ మురళి నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి సి హెచ్ కృష్ణ మూర్తి నెహ్రూ జీవిత చరిత్రను పిల్లలకు అవగతం చేశారు. అనంతరం పిల్లలకు పలు రకాల ఆట పాట లు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రకటించారు. కార్య క్రమంలో ఆయనతో పాటు ఉపాధ్యాయులు కె. వి సు విద్యార్థులు పిల్లలు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# రాయితీపై పచ్చి రొట్టెఏరువులు సరఫరాకు సిద్ధం ఏ ఓవేంకటయ

**రామభద్రపురం, మే 27, మేజర్‌న్యూస్:** మండలంలో పచ్చి రొట్ట ఎరువులు రైతుపై పంపిణీకి సిద్దంగా ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి బి వెంకటయ్య తెలిపారు పిల్లి పెసర విత్తనాలు 8 కేజీలు రాయితీపై 536రూపాయలకు అందిజెస్తున్నామని కట్టే జనుమ 10 కేజీల ప్యాకెట్ రాయితీపై 440,రూపాయలు అందజేస్తున్నామని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు 850ట న్నులు ప్రతీ గ్రామపంచాయతీలో ఉన్న ఆర్బికుల్లో 12 టన్నులు డిఏపి యూరియా కంపెనీకి సిద్దంగా ఉన్నాయని ఆయన తెలిపారు ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు 850వరి విత్తనాలు రైతులకు అం దించడానికి ప్రతిపాదన పంపామని ఆయన తెలిపారు సాంబ మసూరు సోనా మసూరితో పాటు మరో రకం వరి విత్తనాలు ప్రతీపాదనాలు వ పామని తెలిపారు.

# నూతన పుస్తకాలు పంపిణీ త్వరితగతిన చెప్పట్టాలి



**మక్కువ, మే 27, మేజర్‌న్యూస్:** నూతన పుస్తకాలు పంపిణీ త్వరితగతిన పంపిణీ కార్యక్రమం చేపట్టాలని జిల్లా విద్యా శాఖాధికారి జి పగడాలమ్మ అన్నారు. స్థానిక యస్యన్ పాఠశాలలో విద్యా కానుక క్రింద పంపిణీ చేయాల్సిన నూతన పుస్తకాలు పంపిణీ పాయింట్నీ సోమవారం పరిశీలించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల ఎన్రోల్మెంట్ ఆధారంగా పుస్తకాలు పంపిణీ చేయాలన్నారు. ఒకటి నుండీ 10 వ తరగతి వరకు నూతన పుస్తకాలు, స్టాక్ పాయింట్కు చేరుకున్నాయని కేవలం 9 వ తరగతి పుస్తకాలు రావాల్సి ఉందన్నారు. అనంతరం మండలంలోని ఎర్రసామంత వలస గిరిజన పాఠశాల నిర్మాణాలు నాడు - నేడు పనులను పరిశీంచారు. పాఠశాల ప్రారంభమైన నాటికీ పాఠశాలను అందుబాటులోనికి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవోలు వై శంకర్రావు, సూరజ్, యంఈఓలు పెంట సత్యనారాయణ, డి శ్యామ్ సుందర్రావు, సీఆర్పంటీలు, యంఆర్సీలు పాల్గొన్నారు.

# కంపు కొడుతున్న కాల్వలు ప్రజల ఇబ్బందులు



**వంగర, మే 27, మేజర్‌న్యూస్:** ప్రజలపడుతున్నఇబ్బందులు పాలకులకు పట్ట వానన్నవిమర్శలు సర్వత్రా విని పిస్తున్నాయి.ప్రజలు కదా మన కేం పొయిందిలే అన్నట్లు గ్రామాల్లో పాలకులు అనుకుంటున్నారేమో మరి నన్నది అంతుబట్టటంలేదు. మండలంలో చాలా గ్రామాల్లో మురుగు కాల్వల లు వల్ల భరించలే ని కంపుతో ఆయాగ్రామాల ప్రజలు భరించ లేక పోతున్నారు. గ్రామాల్లో ఇళ్లకు ఆనించి మురుగు కాల్వలు ఉండటం వల్ల ఒక వైపు కంపు కొడుతుండ టం,మరో వైపు దోమలుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పట్టించు కోవటం లేదన్నఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. మండలంలో అనేక గ్రామాల్లోమురుగు కాల్వల ద్వారా బయటకు పోక పోవటం,కొన్ని గ్రామాల్లో మురుగు పోయేమార్గాలు కప్పుకుపోవటం,తదితర కారణాలు వల్ల గ్రామాల్లో ప్రజలు కంపుతో భరించ లేక,అలా అని ఏమీ చేయలేక తీవ్ర ఇబ్బందులు గురౌతున్నారు.ప్రజలు తప్పులు కూడా లేక పోలేదు.ఇళ్ళల్లో చెత్తా, చెదారాన్నే కాకుండా, లేనిపోని వ్యర్థపదార్థాను మహిళలు కాల్వల్లో కి తోసి వేయటం, వ్యర్థపదార్థాలను కాల్వలోపడివేయ టం వళ్ళను కాల్వలు ద్వారా బయటకు పోవసిన మురుగు నీరు కాల్వల్లో ఎక్కడిక క్కడ నిలుచుండి పోవటం వల్ల కూడా చాలా గ్రామాల్లో గల కాల్వల్లో మురుగునీరు బయటకు పోక దుర్గంధ మైన వాసనను భరించలేకపోతున్నారు. ఎక్కడి,కక్కడే మురుగు నిల్వల ను తొలగిస్తేతప్ప మురుగు బాధలు ఆయా గ్రామాలప్రజలకుతప్పవని చెప్పకతప్పదు. కాల్వలు మురుగు నీటి నిల్వలతో నిండిపోయి ఉండటం వల్ల ప్రజలు దోమలు బెడదతో బెంబేలెత్తు తున్నారు.మురుగు తో ఉన్నటు వంటి కంపు నీటితో రాత్రం బవళ్ళు దోమలు నిత్యం ఇళ్లలోకి దూరి పిల్లలు,పెద్దల కు కాటువేయటం వల్ల ఎంతో ఇబ్బందుల పడుతున్నారు. ఆయా గ్రామా ల్లోని సచివాల యాల సిబ్బంది చూసికూడా,పెద్దగా పట్టించు కోవటం లేదన్న ఆరోపణలున్నాయి. అంతే కాకుండా సంబంధిత గ్రామాల్లో సర్పంచులు కూడా స్పందిం చటం లేదన్న విమర్శున్నాయి. గ్రామీణ ప్రాంత గ్రామాల ప్రజలకు అవగాహన రాహిత్యం వల్ల కూడా మురుగు నీరుఎక్కడికక్కడ నీరు నిల్వలుండటంవల్ల కూడా ముగునీరు బయటకు పోకపోవటం వల్లకొన్ని గ్రామాల్లో ప్రజలు వారికి,వారే కొన్ని గ్రామాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మండలంలో 29 గ్రామ పంచాయతీల్లో గల 37 గ్రామాలుఉన్నాయిఇందులో చాలా గ్రామాల్లో కాల్వలుపూర్తిగానిండిపోయి ఉండటం కనిపిస్తోంది.అలాంటి పరిస్థితులు ఉన్నప్పటకీ సంబంధిత అధికారులు, పాలకులు పెద్దగా పట్టించుకోవటం లేదన్న ఆరోపణలున్నాయి. సంబంధిత అధికారులుకల్పించుకొని గ్రామాల్లో ప్రజల ఆరోగ్యాలు తో ఉండాలంటే మురుగు కాల్వ ల్లో గల మురుగును తొలగించ టానికి సత్వర చర్యలు తీసుకో వలసినన అవసరం ఎంతైనాఉది.

# జూన్9 వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుంది ప్రజలందరూ సహకరించండి: డీఎస్పీ బాల చంద్రా రెడ్డి



**పాతపట్నం, మే 27, మేజర్‌న్యూస్:** పాతపట్నం పోలీస్ స్టేషన్ లో టెక్కలి డీఎస్పీ బాల చంద్రారెడ్డి స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలు జరిగినప్పుడు రాష్ట్రంలో కొన్నిచోట్ల జరిగిన పరిణామాల ను దృష్టిలో పెట్టుకొని మే 20వ తారీఖు నుండి జూన్ 9వ తారీఖు వరకు సభలు, సమావేశాలకు ర్యాలీలకు అనుమతి లేదని గ్రామాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని 4కి మించి తిరగడం గాని జనాలు గుమికూడడం చెయ్యకూడదని, తెలిసి చేసిన, తెలియక చేసిన తప్పులు నేరము క్రిందకు పరిగణింపబడతాయని, ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని సిఐ ఎన్.సాయి కోరారు.అనంతరం డిఎస్పీ బాల చంద్రారెడ్డి మాట్లాడుతూ మే 13 న జరిగిన సార్వత్రిక పోలింగ్ లో ప్రజల సహకరించడం వల్లే పాతపట్నం నియోజక వర్గం లో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగలేదని ఎన్నికలు సజావుగా జరిగాయని ఇందుకు గ్రామ ప్రజలకు రాజకీయ నాయకులకు, పోలీసు సిబ్బందిని అభినందించారు,భారత రాజ్యాంగం ప్రకారం ప్రతీ ఐదేళ్లకు ఒకసారి ఎన్నికలు జరుగుతాయని ప్రజలు వారికి నచ్చిన ప్రభుత్వాలను ఎన్నుకుంటారని అలాంటిది క్షణికావేశంలో చేసిన తప్పులకి జీవితాంతం కోర్టులు చూట్టూ తిరిగి మీ విలువైన జీవితాలు పాడు చేసుకోవద్దని ఒకసారి ఎన్నికలలో కేసు నమోదు అయితే జీవితకాలం బాధ పడాల్సి వస్తుంది గ్రామాల్లో ఎక్కడ గొడవలు జరిగినా కేసు నమోదు అయిన వ్యక్తిని స్టేషన్లో పెడతారని ఇలాంటి గొడవలకు దూరంగా ఉండి మీ కుటుంబాలతో హాయిగా ఉండాలని అన్నారు ఈ సమావేశంలో టెక్కలి డిఎస్పి బాలచంద్రారెడ్డి పాతపట్నం సీఐ ఎన్.సాయి, ఎస్ఐ మహమ్మద్ యాసిన్, మెలియాపుట్టి ఎస్ఐ టి.రాజేశ్ పాల్గొన్నారు.

# శంకర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సత్య సాయిబాబా భజన మండలి వారి సౌజన్యం తో ఉచిత కంటి వైద్య శిబిరం

**పాతపట్నం, మే 27, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం శంకర్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో సత్య సాయి భజన మండలి తెంబూరు మందిరములో ఈ రోజు ఉదయం 9 గంటల నుంచి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శంకర్ ఫౌండేషన్ వైద్య సిబ్బంది, అంజలి, ఆప్తాలమిక్,క్యాంప్ కోఆర్డినేటరు,రామారావు, వారి సిబ్బంది పాల్గొన్నారు, ఓపి,62,సర్జరీ కి సంబంధించి28 మంది హాజరైయ్యారు ఈ కార్యక్రమం 2 గంటల వరకు నిర్వహించారు ఈ కార్యక్రమంలో బోయిన చంద్రమౌళి, ముఖ్య పరిశీలకు, కన్వీనర్ అందవరపు, కామేశ్వరరావు, ఉప కన్వీనర్, సంతోష్ కుమార్, కార్యకర్తలు బాలకృష్ణ, బి సాయిరాజ్, వాసు మాస్టర్, వెంకటేష్, సాయి రోహిత, డిస్టిక్ జాయింట్ యూత్ కోఆర్డినేటర్ మహిళా విభాగం, సుభాషి, సాయి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# డిగ్రీ కళాశాలలో అత్యున్నత ఫలితాలు

**అరకులోయ, మే 27, మేజర్‌న్యూస్:** అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు అత్యున్నత ఫలితాలు సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ తమ కళాశాలలో డిగ్రీ చదివిన విద్యార్థినీ,విద్యార్థులు అల్లూరి సీతారామరాజు జిల్లా స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో డిగ్రీ చదివిన విద్యార్థినీ,విద్యార్థులు బిఏలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నట్లు ఆయన చెప్పారు.

బీకాం జనరల్ లో విద్యార్థులు ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించగా, బీకాం కంప్యూటర్ అప్లికేషన్లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విద్యార్థినీ,విద్యార్థులు నిలిచినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాస్థాయిలో అత్యున్నత ఫలితాలు సాధించి, కళాశాలకు గుర్తింపు తీసుకువచ్చిన విద్యార్థినీ,విద్యార్థులను కళాశాల బోధన,బోధనేతర సిబ్బంది అభినందించారు.

# తొలి ప్రధాని వ్యవసాయానికి ప్రాధాన్యత



**అరకులోయ, మే 27, మేజర్‌న్యూస్:** దేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వ్యవసాయానికి మొదట ప్రాధాన్యత ఇచ్చారని జాతీయ కాంగ్రెస్ పార్టీ సీనియర్ గిరిజన మహిళా నాయకురాలు పాచిపెంట. శాంతకుమారి అన్నారు. స్వాతంత్ర సమరయోధుడు, దేశ మొట్టమొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నెహ్రూ చిత్రపటానికి సోమవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ మహిళా విభాగం చైర్ పర్సన్, అరకులోయ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి పాచిపెంట.శాంతకుమారి కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్ని ఉద్దేశించి కొద్దిసేపు మాట్లాడారు. భారతదేశ తొలి ప్రధానమంత్రిగా నెహ్రూ వ్యవసాయ, పారిశ్రామిక రంగాల ప్రగతికి ఎనలేని కృషి చేసినట్టు ఆమె చెప్పారు. అంతేకాకుండా పంచవర్ష ప్రణాళిక రూపకర్త అయిన నెహ్రూ కార్పొరేట్ ప్రైవేటుకరణకు వ్యతిరేకంగా మిశ్రమ ఆర్థిక వ్యవస్థ ఏర్పాటుకు పాటు పద్దారని, సామాన్య ప్రజలకు సైతం స్వాతంత్ర ఫలాలు అందేలా ఎంతో కృషి చేశారని పాచిపెంట.శాంతకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమేశ్వర రావు, గంగాధర్, చిన్నస్వామి,శెట్టి. భగత్ రాం, భీమారావు, గిరిజన మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫారం ఫండ్స్ నిర్మాణాలపై దృష్టి సారించాలి

## ఏపీవో త్రిరీ నాదరావు



**రామభద్రాపురం, మే 27, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెంపొందించడానికి విరివిగా ప్రారంభం చేపట్టాలని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి ఏపీవో తిర్నాకరావు సూచించారు మండల ఉపాధి హామీ పథకం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ఫారం ఫండ్స్ నిర్మాణం వలన నీరు నిల్వ ఉండి ఆయా ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు వీటిలో చేప పిల్లాలు కూడా పెంచుకోవచ్చని గొట్లపై జామీ కొబ్బరి టేకు మొక్కలు పెంచుకోవచ్చని అని తెలిపారు వీటిపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఆయన కోరారు అలాగే చెరువు పనులు చేసేటప్పుడు వరుసగా ఫీట్లు ఎక్కువగా ఉండేటట్లు లోతు ఎక్కువగా ఉండేటట్లు చూడాలని ఆయన సూచించారు లోతు ఎక్కుతాడం వల్ల నీరు నిల్వ ఉండే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు వేటన్ దారులు లోతు అడుగునట్లు పెయిన్ లెస్టెంట్లు సూచించారు ఉచితం ఉపాధ్యాయ అధికారులకు చెల్లింపులు కూడా వేగవంతం చేస్తున్నామని ఆయన అన్నారు ఇప్పటివరకు ఇటువంటి బకాయిలు లేకుండా చెల్లింపులు చేశానని బిల్లులు కూడా పూర్తిస్థాయిలో చెల్లించామని ఆయన తెలిపారు

# డివైడర్ పైకి దూసుకెళ్లిన ప్రైవేటు ట్రావెల్ బస్సు




**మాకవరపాలెం, మే 27, మేజర్‌న్యూస్:** మాకవరపాలెంలో రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ పైకి ప్రైవేట్ ట్రావెల్ బస్సు దూసుకెళ్లింది. విశాఖపట్నం వైపు నుంచి నర్సీపట్నం వెళుతున్న ప్రైవేటు బస్సు ఆదివారం అర్ధరాత్రి మాకవరపాలెం బస్టాం డ్ వద్దకు వచ్చేసరికి ఒక్కసారిగా డివైడర్‌పైకి వెళ్లింది. ఈ ప్రమాదంలో బస్సులో సుమారు 40 మందికి పైగా ఉన్నా ఎవరికీ ఎలాంటి గాయాలు లేకుండా బయటపడ్డారు. దీంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

# అప్పలరాజుకు ప్రత్యేక పురస్కారం



**పూసపాటిరేగ, మే 27, మేజర్‌న్యూస్:** పూసపాటిరేగ మండలంలోని చౌడమ్మ అగ్రహారం పంచాయితీ శివారు గ్రామీణ రైతుల చోడవరం కు చెందిన నల్ల అప్పలరాజుకు మరో పురస్కారం వరించింది. కర్ణాటకలోని బసవ జయంతి సందర్భంగా అప్పలరాజు చేసిన సామాజిక, సేవా కార్యక్రమాలను మెచ్చుకొని న్యూఢిల్లీకి చెందిన కళా హంగూరియా సంస్కృతిక వేదిక ద్వారా అప్పలరాజుకు ప్రత్యేక మెమొంటోని అందించడమే కాకుండా ఘనంగానిర్వాహకులు సత్కరించారు.. ఈ కార్యక్రమానికి దేశ నలుమూలల నుంచి హాజరయ్యారు.

# రాజకీయ విభేదాలు పాల్పడితే చట్టపరియం చర్యలు

## ఎస్సై జ్ఞాన ప్రసాద్



**రామభద్రపురం, మే 27, మేజర్‌న్యూస్:** వచ్చే నెల ఆరవ తేదీ వరకు ఎన్నికలు కూడా అమలులో ఉన్నందువలన ఎటువంటి రాజకీయ విభేదాలు పాల్పడరాదని ఎస్ఐ జ్ఞాన ప్రసాద్ తెలిపారు స్థానిక పోలీస్ స్టేషన్లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కువమంది గుమగుడి ఉండరాదని ఆయన నరాచించారుఏటువంటి రాజకీయ సంబంధించి మాట్లాడ్రాదని దీనివలన ఘర్షణ వచ్చే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు ప్రతి ఒక్కరూ సమయం పాటించి ఐకమత్యంతో మెలగాలని ఆయన ప్రజలకు సూచించారు అలాగే పోటీ దారులపై పందాలు కాయడ చట్టరీత్య నేరమని ఆయన తెలిపారు అటువంటి వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

# గ్రామాల్లో పోలీసులు ముమ్మరంగా కార్డన్ సెర్చలు

**- సుందరాడలో బొబ్బిలి రూరల్ సి. ఇ. అధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరణ**

**- అనుమానితుల పైన ఆరా**



**తెర్లాం, మే 27, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు ముగిసిన వేళ జూన్ 4 న కౌంటింగ్ జరుగు నేపథ్యంలో బొబ్బిలి రూరల్ సి. ఐ. తిరుమల రావు అధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. సోమవారం మండలపరిధిలోని సుందరా డ గ్రామంలో ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరణ చేశారు. అనుమానితుల పైన ఆరా తీశారు. ధృవ పత్రాలు లేని ద్విచక్ర వాహనాల నాలగు చక్రాల వాహనాలు పై దృష్టి సారించారు. ఈ సందర్భంగా. గుర్తింపు ధృవ పత్రాలు లేని 4 ద్విచక్ర వాహనాలు నాలుగు చక్రాల వాహనం ఓ కటి బొబ్బిలి సి . ఐ .సీజ్ చేసినట్టు ఎస్. ఐ. ఆర్.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కాగా ఎన్నికల లేక్చింపు వరకు ఎవరైనా అల్లర్లు సు సృష్టించినా ప్రేరేపించినా వారిని కఠినంగా శిక్షామని సి. ఐ. తిరుమల రావు హెచ్చరిం చారు. అందుకు ప్రతీ ఒక్కరూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు రామభద్రపురం ఎస్. ఐ. తెర్లాం ఎస్. ఐ. ఆర్.రమేష్ బొబ్బిలి రూరల్ పోలీసులు స్థానిక పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.